www.prajavinikidi.com

RNI.No :TELTEL/2023/85745

# ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం

తెలుగు దినపత్రిక

**విలేకరులు కావలెను**

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న

ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక

తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు

జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను

ఆసక్తి గలవారు సంప్రదించండి

8978701613,7013016545


సంపుటి - 4 సంచిక -33 సోమవారం 18 మే 2026 ఎడిటర్ : మారేపల్లి అశోక్ పేజీలు -8 వెల - 3/- 01

Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts



## ఆక్వా, పొగాకు రైతులను ఆదుకోండి..

- ఆక్వా, పొగాకు రైతుల సమస్యలపై కేంద్రానికి సీఎం చంద్రబాబు లేఖలు
- రొయ్యల మేత ధరల పెరుగుదలపై జోక్యం చేసుకోవాలని వినతి
- సిగరెట్లపై పెంచిన పన్నులను పునఃసమీక్షించాలని అభ్యర్థన
- మేత ధరల నియంత్రణకు నెలవారీ విధానంపై రాష్ట్ర ప్రభుత్వం కసరత్తు
- రైతుల ప్రయోజనాల పరిరక్షణకు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి



**అమరావతిమే 17 (ప్రజావినికిడి):** ఆంధ్రప్రదేశ్‌లోని ఆక్వా, పొగాకు రైతులు ఎదుర్కొంటున్న తీవ్ర సమస్యలపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టి సారించారు. వారిని ఆదుకునేందుకు చర్యలు తీసుకోవాలని కోరుతూ కేంద్ర ప్రభుత్వానికి వేర్వేరుగా లేఖలు రాశారు. రొయ్యల మేత ధరల పెరుగుదల, పొగాకుపై అధిక పన్నుల భారం వంటి కీలక అంశాలపై తక్షణమే జోక్యం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

ఆక్వా రైతులకు ఊరట కల్పించండి..

రాష్ట్రంలో రొయ్యల మేత ధరలు విపరీతంగా పెరగడంపై ఆక్వా రైతులు ఆందోళన చెందుతున్న నేపథ్యంలో సీఎం చంద్రబాబు కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌కు లేఖ రాశారు. 2026 జనవరి నుంచి మే మధ్య కాలంలో సోయా, ఫిష్ మీల్ వంటి ముడిసరుకుల **మిగతా 2లో...**

### శాంతి ఒప్పందం కుదరకపోతే

## గడ్డుకాలం తప్పదు

- ఇరాన్‌పై వైమానిక దాడుల పునరుద్ధరణపై అమెరికా సమాలోచనలు
- శాంతి ఒప్పందం కుదరకపోతే గడ్డుకాలం తప్పదని ఇరాన్‌కు ట్రంప్ వార్నింగ్
- చర్చలకు అమెరికా సుముఖంగా ఉన్నా, వారిపై అపనమ్మకం ఉందన్న ఇరాన్
- హార్ముజ్ వద్ద కొనసాగుతున్న ఉద్రిక్తతలు, అమెరికా నౌకాదళం మోహరింపు





**ఢిల్లీ మే 17 (ప్రజావినికిడి):** పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్తతల నడుమ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన ఒక సోషల్ మీడియా పోస్ట్ ప్రపంచవ్యాప్తంగా ప్రకంపనలు సృష్టిస్తోంది. 'ఇది తుఫాను ముందున్న ప్రశాంతత' అనే వ్యాఖ్యతో కూడిన ఒక ఏఐ-జనరేటెడ్ చిత్రాన్ని ఆయన పంచుకున్నారు. ఇరాన్‌పై మళ్లీ వైమానిక దాడులు ప్రారంభించే అంశంపై ట్రంప్ **మిగతా 2లో...**

## తెలుగు రాష్ట్రాల్లో నిప్పుల వర్షమే!

**మే 19 నుంచి 24 వరకు అత్యంత తీవ్రంగా వడగాలులు**

- 45 డిగ్రీలు దాటి రికార్డు స్థాయి ఉష్ణోగ్రతల నమోదుకు అవకాశం
- ఉదయం 10:30 నుంచి సాయంత్రం 4 గంటల వరకు బయటకు వెళ్లవద్దని సూచన
- వృద్ధులు, చిన్నారులు, గర్భిణీలు, రోగులు మరింత అప్రమత్తంగా ఉండాలని సలహా



**అమరావతిమే 17(ప్రజావినికిడి):** ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో ఎండలు దంచికొట్టనున్నాయి. రానున్న వారం రోజుల పాటు ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ తీవ్ర హెచ్చరికలు జారీ చేసింది. ముఖ్యంగా మే 19 నుంచి 24వ తేదీ వరకు ఆరు రోజుల పాటు భానుడి ప్రతాపం చుక్కలు చూపించనుందని, బలమైన వడగాలులు వీచే అవకాశం ఉందని తెలిపింది. **మిగతా 2లో...**

## విజయ్ నాకు సమవుజ్జీ కాదు

- రజినీకాంత్ సంచలన వ్యాఖ్యలు
- కమల్ సీఎం అయితే అసూయపడతా
- స్టాలిన్ నాకు మంచి మిత్రుడు
- పార్టీ పెడితే కచ్చితంగా గెలిచేవాణ్ని
- రాజకీయాలతో సంబంధం లేదు


2లో.

## టాపర్లు అబ్బాయిలు

- ఇంజినీరింగ్ 73.36 శాతం
- అగ్రికల్చర్ ఫార్మసీలో 86.27 శాతం అర్హత
- వారం రోజుల్లో కౌన్సెలింగ్ షెడ్యూల్
- ఇంజినీరింగ్ మొదటి ర్యాంకర్ అమ్మాయి
- అగ్రికల్చర్, ఫార్మసీలో టాపర్ అబ్బాయి
- -ఎప్ సెట్-2026 ఫలితాలను విడుదల చేసిన ప్రభుత్వ సలహాదారు కేశవ రావు



2లో.

## ఎబోలా వైరస్ కలకలం

- హెల్త్ ఎమర్జెన్సీ ప్రకటించిన డబ్ల్యూహెచ్ఓ
- కాంగోలో 88 మంది మృతి
- మరణాల శాతం ఎక్కువ : వైద్య అధికారులు


2లో.

## బండి సంజయ్‌ను బర్తరఫ్ చేయాలి

- కేటీఆర్ విమర్శలు
- నిందితుణ్ని 9 రోజులు కేంద్ర మంత్రే దాచారని ఆరోపణ
- బాధిత కుటుంబాన్ని బెదిరించారన్న కేటీఆర్



**హైదరాబాద్ మే 17 (ప్రజావినికిడి):** కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్‌ను కేంద్ర మంత్రివర్గం నుంచి వెంటనే బర్తరఫ్ చేయాలని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ డిమాండ్ చేశారు. ఎల్బీనగర్‌లో నిర్వహించిన 'నా బూత్- నా భవిష్యత్తు' కార్యక్రమంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. **మిగతా 2లో...**

### నాలుగు కేటగిరీలుగా

## తెలంగాణ ఉద్యమకారులు



- తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపునకు నాలుగు కేటగిరీలు
- కేశవరావు నేతృత్వంలో సమావేశమైన ఉన్నతస్థాయి కమిటీ
- ఉద్యమంలో ప్రాణాలు కోల్పోయిన వారికి తొలి ప్రాధాన్యం
- రాజకీయాలకు అతీతంగా, పక్షపాతం లేకుండా గుర్తింపు ప్రక్రియ
- జిల్లాల పర్యటనలు, అఖిలపక్ష సమావేశం నిర్వహించాలని నిర్ణయం

**హైదరాబాద్ మే 17(ప్రజావినికిడి):** తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు ప్రక్రియను వేగవంతం చేసేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఉన్నతస్థాయి కమిటీ కీలక నిర్ణయాలు తీసుకుంది. ప్రభుత్వ సలహాదారు కె. కేశవరావు నేతృత్వంలోని ఈ కమిటీ ఆదివారం తొలిసారి **మిగతా 2లో...**



## ఏపీలో జూన్ 12 నుంచి కొత్త పింఛన్లు

- ఏపీలో కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు
- కీలక నిర్ణయం తీసుకున్న చంద్రబాబు సర్కారు
- వితంతువులకు కొత్తగా పెన్షన్లు
- త్వరలోనే ఆన్ లైన్ లో పేర్లు నమోదుకు అవకాశం

**అమరావతిమే 17 (ప్రజావినికిడి):** రాష్ట్రంలోని వితంతువులకు ఏపీలోని కూటమి ప్రభుత్వం శుభవార్త చెప్పింది. కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు పూర్తవుతున్న సందర్భంగా జూన్ 12వ తేదీ నుంచి కొత్తగా పింఛన్లు మంజూరు చేయనున్నట్లు రాష్ట్ర మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ప్రకటించారు. **మిగతా 2లో...**

# ఎబోలా వైరస్ కలకలం

## హెల్త్ ఎమర్జెన్సీ ప్రకటించిన డబ్ల్యూహెచ్ఓ

## కాంగోలో 88 మంది మృతి

## మరణాల శాతం ఎక్కువ : వైద్య అధికారులు

**కాంగో:** ప్రాణాంతక ఎబోలా వైరస్ ఆఫ్రికా దేశం కాంగోలో మరోసారి కలకలం రేపుతున్న నేపథ్యంలో ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్ఓ) కీలక నిర్ణయం తీసుకుంది. ఈ ఆరోగ్య సంక్షోభాన్ని అంతర్జాతీయ ఆరోగ్య అత్యవసర పరిస్థితిగా ఆదివారం ప్రకటించింది. ఈ రకం వైరస్‌కు టీకా అందుబాటులో లేదని అధికారులు హెచ్చరించిన నేపథ్యంలో ప్రపంచ ఆరోగ్య సంస్థ ఈ నిర్ణయం తీసుకుంది.కాగా, అత్యంత వేగంగా వ్యాపించే ఎబోలా వైరస్ కారణంగా కాంగోలో 88 మంది మరణించారు. మరో 336 మందికి ఎబోలా వైరస్ సోకిందని ఆఫ్రికాలోనే అతిపెద్ద ప్రజారోగ్య కేంద్రం సెంటర్స్ ఫర్ డిసీజ్ కంట్రోల్ అండ్ ప్రివెన్షన్ (సీడీసీ) శనివారం తెలిపింది. ఈ మేరకు ప్రపంచ ఆరోగ్య సంస్థ అప్రమత్తమైంది. బండిబుగ్యో ఎబోలా వైరస్ రకం వల్ల సంభవించిన ఈ వ్యాప్తి అంతర్జాతీయంగా ఆందోళన కలిగించే విషయమని డబ్ల్యూహెచ్ఓ అభిప్రాయపడింది. ఎబోలా కేసుల సంఖ్య, వ్యాప్తి వాస్తవ పరిస్థితిపై స్పష్టత లేదని తెలిపింది. ఈ క్రమంలో అంతర్జాతీయ ఆరోగ్య అత్యవసర పరిస్థితిని ప్రకటిస్తూ నిర్ణయం తీసుకుంది. కాగా, ఇది అంతర్జాతీయ ఆరోగ్య నిబంధనల ప్రకారం రెండో అత్యున్నత హెచ్చరిక స్థాయి.

**కాంగోలో ఆందోళనకరంగా వైరస్ వ్యాప్తి : డబ్ల్యూహెచ్ఓ**

ఎబోలా సంక్రమించిన వ్యక్తుల వాస్తవ సంఖ్య, భౌగోళిక వ్యాప్తికి సంబంధించి క్లారిటీ రావాల్సి ఉందని ప్రపంచ ఆరోగ్య సంస్థ తెలిపింది. ఈ ఎబోలా వైరస్ వల్ల ప్రపంచ దేశాలకు తక్షణ ముప్పు లేకపోయినా, కాంగో పొరుగు దేశాలకు వేగంగా వ్యాప్తి చెందే అవకాశం ఉందని హెచ్చరించింది. ఇప్పటికే కాంగోలో ఎబోలా వైరస్ వ్యాప్తి ఆందోళన కలిగిస్తోందని పేర్కొంది.

**కాంగో హెల్త్ మినిస్టర్ ఏమన్నారంటే?**

తమ దేశంలో ఎబోలా వైరస్ వ్యాప్తిపై కాంగో ఆరోగ్య మంత్రి శామ్యూల్ రోజర్ కంబా స్పందించారు. బుండిబుగ్యో రకం ఎబోలా వైరస్‌కు వ్యాక్సిన్ లేదన్నారు. ఈ వైరస్ వ్యాప్తికి నిర్దిష్ట చికిత్స లేదని చెప్పారు. ఈ వైరస్ సోకిన మొదటి రోగి ఒక నర్సు అని తెలిపారు. ఆమె ఈ ఏడాది ఏప్రిల్ 24న ఇటూరి ప్రావిన్స్ రాజధాని బునియాలోని ఒక ఆరోగ్య కేంద్రానికి ఎబోలా లక్షణాలతో వచ్చారని వెల్లడించారు. ఈ వ్యాధి సోకితే జ్వరం, రక్తస్రావం, వాంతులు వంటి లక్షణాలు కనిపిస్తాయని ఖ.

ఈ వ్యాధి వేగంగా వ్యాప్తి చెందడాన్ని అత్యంత ఆందోళనకరంగా వైద్య సహాయక బృందం డాక్టర్స్ విథౌట్ బోర్డర్స్ (ఎంఎస్ఎఫ్) పేర్కొంది. ఇంత తక్కువ సమయంలో ఇన్ని ఎబోలా కేసులు నమోదవ్వడం, మరణాలు అత్యంత ఆందోళన కలిగించే విషయమని అభిప్రాయపడింది. ఈ సంస్థ ప్రస్తుతం ఎబోలా వైరస్ వ్యాప్తి చెందిన ఇటూరి ప్రాంతానికి వైద్య, సహాయక సిబ్బందిని తరలిస్తోంది.

**మరణాల శాతం ఎక్కువ : వైద్య అధికారులు**

మరోవైపు, వైద్య అధికారులు సైతం ఇదే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఈ రకం ఎబోలా వైరస్ సోకితే మరణాల రేటు చాలా ఎక్కువగా ఉంటుందని హెచ్చరించారు. వ్యాధి సోకిన వారిలో మరణాల రేటు 50 శాతం వరకు చేరవచ్చని అంచనా వేశారు. 2007లో తొలిసారిగా ఈ స్ట్రెయిన్‌ను గుర్తించారని చెప్పారు. కాంగోకు పొరుగున ఉన్న ఉగాండాలోని ఓ వ్యక్తిని ఈ వైరస్ తొలిసారి బలిగొందని వెల్లడించారు. 1976లో గుర్తించిన జైర్ రకం ఎబోలా వైరస్‌కు మాత్రమే వ్యాక్సిన్లు అందుబాటులో ఉన్నాయని స్పష్టం చేశారు. కాంగోలో ఎబోలా వైరస్ వ్యాప్తి చాలా ఎక్కువగా ఉందని హెచ్చరించారు.

**50 ఏండ్లల్లో 15వేల మంది మృతి**

ఎబోలా వైరస్ వల్ల ఆఫ్రికాలో గత 50 ఏండ్లల్లో సుమారు 15,000 మంది చనిపోయారు. ఈ వైరస్ సోకి గతేడాది ఆగస్టులో మధ్య ఆఫ్రికాలో 34 మంది మరణించారు. 2018- 2020 మధ్య కాంగోలో ఎబోలా వైరస్ వ్యాప్తి చెంది దాదాపు 2,300 మంది చనిపోయారు. కాగా, గబ్బిలాల నుంచి మనషులకు ఈ ఎబోలా వ్యాధి వ్యాపిస్తుంది. తీవ్రమైన రక్తస్రావం, అవయవ వైఫల్యానికి కారణమవుతుంది. ఈ వైరస్ సోకిన వ్యక్తి శారీరక ద్రవాలు, రక్తాన్ని తాకినప్పుడు ఒకరి నుంచి మరొకరికి వ్యాప్తి చెందుతుంది. ఈ ప్రాణాంతకమైన ఎబోలా వైరస్ 21 రోజులపాటు రోగిలో సజీవంగా ఉంటుంది.

# విజయ్ నాకు సమవుజ్జీ కాదు

## రజినీకాంత్ సంచలన వ్యాఖ్యలు

**మే 17 (ప్రజావినికిడి):**

తమిళనాడు ప్రజలు మార్పు కోరుకున్నారని.. అందుకే విజయ్ గెలిచారని స్టార్ హీరో రజినీకాంత్ అన్నారు. తనకు రాజకీయాలతో ఎలాంటి సంబంధం లేదన్నారు. తానే గనక పార్టీ పెడితే కచ్చితంగా గెలిచేవాడినన్నారు. డీఎంకే అధినేత స్టాలిన్ తనకు మంచి స్నేహితుడని తెలిపారు. అందుకే ఆయన్ని కలిసినట్లు వెల్లడించారు. ఎన్నికల ఫలితాల అనంతరం స్టాలిన్‌ను కలిసిన నేపథ్యంలో రజినీపై విమర్శలు వచ్చిన విషయం తెలిసిందే. దీంతో ఆదివారం చెన్నైలోని తన నివాసంలో మీడియా



సమావేశం ఏర్పాటు చేసి వివరణ ఇచ్చారు. మరోవైపు విజయ్ సీఎంగా గెలవకూడదని తాను ఎలాంటి ప్రయత్నం చేయలేదని రజినీకాంత్ చెప్పారు. విజయ్‌ను తనకు సమవుజ్జీగా భావించడం లేదన్నారు. తమ వయసులో 28 ఏళ్ల వ్యత్యాసం ఉందన్నారు. కమల్ హాసన్ సీఎం అయితే అసూయ పడతాను గానీ, విజయ్ విషయంలో అలాంటిదేమీ లేదన్నారు. రెండు ప్రధాన పార్టీలను ఢీకొని గెలిచిన విజయ్‌కు తాను శుభాకాంక్షలు తెలిపానని గుర్తుచేశారు.

ఇటీవల ఎయిర్‌పోర్టులో ఓ వ్యక్తి విజయ్ గురించి ప్రస్తావించగా రజినీకాంత్ నవ్వుతూ వెళ్లిపోయిన విషయం తెలిసిందే. దీనిపై విమర్శలు రావడాన్నీ రజినీ తాజాగా ప్రస్తావించారు. ఎవరో వ్యక్తి ఫోన్‌లో రికార్డు చేస్తూ అడిగిన ప్రశ్నకు తాను స్పందించలేదన్నారు. తాను అనవసరంగా ఇతర విషయాల గురించి మాట్లాడే వ్యక్తిని కాదన్నారు.

# శాంతి ఒప్పందం కుదరకపోతే గడ్డుకాలం తప్పదు

**మొదటిపేజీ తరువాయి**

తన ఉన్నతాధికారులతో చర్చిస్తున్నారనే వార్తల నేపథ్యంలో ఈ పోస్ట్ ప్రాధాన్యం సంతరించుకుంది. ట్రంప్ తన సోషల్ మీడియాలో షేర్ చేసిన చిత్రంలో ఆయన తన ట్రేడ్‌మార్క్ 'మేక్ అమెరికా గ్రేట్ ఎగైన్' టోపీతో ఒక అమెరికన్ నేవీ అడ్మిరల్‌తో కలిసి యుద్ధ నౌకపై నిలబడి ఉన్నారు. అల్లకల్లోలంగా ఉన్న సముద్రం, మెరుపులతో కూడిన వాతావరణం, వెనుక వైపున ఇరాన్ యుద్ధ నౌకలు కనిపించడం వంటివి టెహ్రాన్‌కు ప్రత్యక్ష హెచ్చరికలు పంపుతున్నట్టుగా విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ పోస్ట్ ద్వారా ట్రంప్ ఇరాన్‌కు స్పష్టమైన సంకేతాలు ఇచ్చారని అంతర్జాతీయ మీడియా వ్యాఖ్యానిస్తోంది.

ఇదే సమయంలో, ఇరాన్ విషయంలో ట్రంప్ యంత్రాంగం ఒక కీలక నిర్ణయం తీసుకునేందుకు సిద్ధమవుతోందని 'న్యూయార్క్ టైమ్స్' కథనం వెల్లడించింది. దౌత్యపరమైన ప్రయత్నాలు విఫలమైతే, ఇరాన్‌పై మళ్లీ సైనిక చర్యలు చేపట్టేందుకు



అవసరమైన ప్రణాళికలపై ట్రంప్ సహాయకులు చర్చిస్తున్నారని ఆ కథనం పేర్కొంది. ఇటీవలే ఒక ఫ్రెంచ్ బ్రాడ్‌కాస్టర్‌తో ఫోన్ ఇంటర్వ్యూలో మాట్లాడిన ట్రంప్ "త్వరలో శాంతి ఒప్పందం జరగకపోతే ఇరాన్‌కు చాలా గడ్డుకాలం తప్పదు. ఒప్పందం చేసుకోవడం వారి ప్రయోజనాలకే మంచిది" అని వ్యాఖ్యానించారు.

మరోవైపు, కొత్తగా చర్చలు జరపడానికి ట్రంప్ సుముఖంగా ఉన్నట్టు తమకు సంకేతాలు అందాయని ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాఘ్చీ తెలిపారు. అయితే, వాషింగ్టన్ ఉద్దేశాలపై తమకు తీవ్ర 'అపనమ్మకం' ఉందని ఆయన స్పష్టం చేశారు. ఇరాన్ పార్లమెంట్ స్పీకర్ మహమ్మద్ బఘేర్ ఘలీబాఫ్ కూడా తమ 14-సూత్రాల శాంతి ప్రణాళికకు ప్రత్యామ్నాయ ప్రతిపాదనలు ఏవీ ఫలించవని హెచ్చరించారు.

గత నెలలో కాల్పుల విరమణ ఒప్పందం కుదిరినప్పటికీ, కీలకమైన హర్మూజ్ జలసంధి వద్ద ఉద్రిక్తతలు కొనసాగుతూనే ఉన్నాయి. ప్రపంచంలోని దాదాపు 20 శాతం చమురు వాణిజ్యం ఈ మార్గం గుండానే సాగుతుంది. ఈ ప్రాంతంలో అమెరికా తన నౌకాదళాన్ని బలంగా మోహరించింది. ఈ పరిణామాలన్నీ మధ్యప్రాచ్యంలో మరోసారి యుద్ధ మేఘాలు కమ్ముకుంటున్నాయనే ఆందోళనలను రేకెత్తిస్తున్నాయి.

# టాపర్లు అబ్బాయిలు

**మే 17 (ప్రజావినికిడి):**

రాష్ట్రంలో ఇంజనీరింగ్, అగ్రికల్చర్, ఫార్మసీ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించిన ఎప్‌సెట్-2026 ఫలితాల్లో టాపర్లలో ఎక్కువ మంది అబ్బాయిలు ఉండగా, మొత్తంగా ఫలితాల్లో అమ్మాయిలు పైచేయి సాధించారు. ఇంజనీరింగ్ విభాగంలో మొదటి 10 ర్యాంకుల్లో 8.. అగ్రికల్చర్, ఫార్మసీలో మొదటి 10 ర్యాంకుల్లో 7 అబ్బాయిలకే దక్కాయి. మొత్తంగా చూస్తే ఇంజనీరింగ్ విభాగంలో అమ్మాయిలు 73.72 శాతం అర్హత సాధించగా, అబ్బాయిలు 73.10 శాతం అర్హత సాధించారు. అగ్రికల్చర్, ఫార్మసీ విభాగంలో అమ్మాయిలు 86.76 శాతం, అబ్బాయిలు 84.70 శాతం అర్హత సాధించారు. మొత్తంగా ఇంజనీరింగ్ విభాగంలో 73.36 శాతం, అగ్రికల్చర్‌లో 86.27 శాతం అర్హత సాధించారు. ఎప్‌సెట్ ఫలితాలను ఆదివారం ఉదయం 11 గంటలకు ప్రభుత్వ సలహాదారు కంచర్ల కేశవరావు విడుదల చేశారు. ఈ నెల 4, 5 తేదీల్లో నిర్వహించిన అగ్రికల్చర్, ఫార్మసీ పరీక్షకు 84,954 మంది హాజరు కాగా, 73,294 మంది అర్హత సాధించారు. ఇంజనీరింగ్ విభాగం పరీక్షను 1,97,242 మంది రాయగా, 1,44,704 మంది అర్హత సాధించారు. మొత్తంగా ఎప్‌సెట్ రాసినవారిలో ఈసారి 64,198 అర్హత సాధించలేకపోయారు. ఈసారి ఎప్‌సెట్‌లో రెండు విభాగాల్లోనూ హైదరాబాద్‌కు చెందిన విద్యార్థులకే మొదటి ర్యాంకులు దక్కాయి. ఇంజనీరింగ్ విభాగంలో ఉప్పల్‌కు చెందిన ఎం.రుషి మొదటి ర్యాంకు సాధించగా.. అగ్రికల్చర్, ఫార్మసీ విభాగంలో హుమాయిన్ నగర్‌కు చెందిన ముఖరం అహ్మద్ ప్రథమస్థానంలో నిలిచాడు. కాగా, ఆంధ్రప్రదేశ్‌కు చెందిన పలువురు విద్యార్థులు ఎప్‌సెట్‌లో టాప్ ర్యాంకులు సాధించారు. ఏపీ పునర్వ్యవస్థీకరణ చట్టం ప్రకారం పదేళ్లపాటు ఏపీ అభ్యర్థులకు తెలంగాణలో, తెలంగాణ విద్యార్థులకు ఏపీలోని కాలేజీల్లో అడ్మిషన్లు లభించాయి. గత రెండేళ్లుగా రెండు రాష్ట్రాలు ఆ అవకాశాన్ని రద్దు చేశాయి. అయినా, ఏపీ విద్యార్థులుతెలంగాణ ఎప్‌సెట్ రాస్తున్నారు. ఈ ఏడాది ఇంజనీరింగ్ విభాగంలో 3, 4.. అగ్రికల్చర్‌లో 6, 7, 9 ర్యాంకులను ఏపీ అభ్యర్థులు సాధించారు. కాగా, ఎప్‌సెట్ ఫలితాలను పరీక్షలు ముగిసిన వారంలోపే విడుదల చేయడంపై విద్యార్థులు హర్షం వ్యక్తంచేస్తున్నారు. 11న పరీక్షలు ముగియగా, ఆరు రోజుల్లోనే ఫలితాలను విడుదలకు చర్యలు చేపట్టిన ఉన్నత విద్యామండలి చైర్మన్ బాలకిష్టారెడ్డి, సెట్ కమిటీ చైర్మన్ టీకేకేరెడ్డి, కన్వీనర్ విజయకుమార్ రెడ్డిలను కేకే అభినందించారు. ఈ కార్యక్రమంలో బాలకిష్టారెడ్డి, టీకేకేరెడ్డి, విజయకుమార్‌రెడ్డి, విద్యాశాఖ కార్యదర్శి యోగితారాణా, సాంకేతిక విద్య కమిషనర్ శ్రీదేవసేన, జేఎన్టీయూ రిజిస్ట్రార్ వెంకటేశ్వరరావు, ఎప్‌సెట్ కోకన్వీనర్ బాలు నాయక్ పాల్గొన్నారు. కాగా, ఖమ్మంకు చెందిన శిశిరి సాయి ఇంజనీరింగ్ విభాగంలో 39వ ర్యాంకు, బూర సాయిశరన్ అగ్రికల్చర్, ఫార్మసీలో 8వ ర్యాంకు సాధించారు. రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్‌కు చెందిన ఎం. సాత్విక్‌రెడ్డి ఎప్‌సెట్‌లో 50వ ర్యాంకు సాధించాడు. భద్రాద్రి కొత్తగూడెంకు చెందిన సాయివర్ధన్ 63వ ర్యాంకు సాధించాడు.

## ఆక్వా, పొగాకు రైతులను ఆదుకోండి..

**మొదటిపేజీ తరువాయి**

ధరలు 20 శాతానికి పైగా పెరిగాయని, దీంతో మేత తయారీ ఖర్చు కిలోకు రూ.31కి పైగా పెరిగిందని లేఖలో ప్రస్తావించారు. ముడిసరుకుల ధరలు తగ్గినప్పుడు రైతులకు ప్రయోజనం బదిలీ చేయని కంపెనీలు, ఇప్పుడు భారాన్ని మోపడం సరికాదని రైతులు వాదిస్తున్నారని తెలిపారు.

ఈ నేపథ్యంలో ఫిష్ మీల్ ఎగుమతులకు ప్రోత్సాహకాలు ఇవ్వాలని, సోయా దిగుమతులపై ఆంక్షలు సడలించాలని కేంద్రాన్ని కోరారు. మరోవైపు, పౌల్ట్రీ తరహాలో ముడిసరుకుల ధరల ఆధారంగా మేత ధరలను ప్రతి నెలా సమీక్షించే విధానాన్ని తీసుకురావాలని రాష్ట్ర ప్రభుత్వం యోచిస్తోంది.

**పొగాకు రైతులను ఆదుకోండి..**

ఇదే సమయంలో, ఎఫ్‌సీవీ పొగాకు రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపైనా సీఎం దృష్టి సారించారు. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, వాణిజ్య శాఖ మంత్రి పీయూష్ గోయల్‌కు వేర్వేరు లేఖలు రాశారు. సిగరెట్లపై జీఎస్టీ, ఎక్సైజ్ డ్యూటీని భారీగా పెంచడం వల్ల కొనుగోళ్లు మందగించాయని, రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని వివరించారు.

గతేడాది వేలంలో కిలోకు రూ.280 ఉన్న ప్రారంభ ధర, ఈ ఏడాది రూ.250కి పడిపోయిందని తెలిపారు. ఈ పన్నుల విధానం వల్ల 43 వేల మంది రైతులు, లక్షలాది మంది కార్మికుల జీవనోపాధి ప్రమాదంలో పడిందని ఆందోళన వ్యక్తం చేశారు. రైతుల ప్రయోజనాలను కాపాడేందుకు పెంచిన పన్నులను పునఃసమీక్షించాలని కేంద్ర ప్రభుత్వాన్ని చంద్రబాబు కోరారు.

## తెలుగు రాష్ట్రాల్లో నిప్పుల వర్షమే!

**మొదటిపేజీ తరువాయి**

ఈ రోజుల్లో పలు ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు 45 డిగ్రీల మార్కును దాటి రికార్డు స్థాయిలో నమోదయ్యే ప్రమాదం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు.

వాతావరణ శాఖ నివేదికల ప్రకారం, ఈ ఆరు రోజుల్లో వడగాల్పుల ప్రభావం అత్యంత తీవ్రంగా ఉండనుంది. దీనివల్ల వడదెబ్బ తగిలి ప్రాణాలకు ముప్పు వాటిల్లే ప్రమాదం ఉన్నందున ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. ప్రధానంగా ఉదయం 10:30 గంటల నుంచి సాయంత్రం 4:00 గంటల మధ్య అత్యవసరమైతే తప్ప ఎవరూ బయటకు రావద్దని స్పష్టం చేశారు.బయటకు వెళ్లాల్సి వస్తే తప్పనిసరిగా తాగునీటి బాటిల్‌ను వెంట ఉంచుకోవాలని, వదులుగా ఉండే కాటన్ దుస్తులు ధరించాలని సూచించారు. శరీరం డీహైడ్రేషన్‌కు గురికాకుండా ఉండేందుకు కొబ్బరి బొండాలు, మజ్జిగ, ఓఆర్ఎస్ ద్రావణం వంటివి ఎక్కువగా తీసుకోవాలని వైద్యులు సలహా ఇస్తున్నారు. ముఖ్యంగా వృద్ధులు, చిన్నపిల్లలు, గర్భిణీ స్త్రీలు, రోగులు ఈ కాలంలో ఎండకు దూరంగా, సురక్షితమైన ప్రదేశాల్లోనే ఉండటం శ్రేయస్కరం.

## ఏపీలో జూన్ 12 నుంచి కొత్త పింఛన్లు

**మొదటిపేజీ తరువాయి**

శ్రీకాకుళం జిల్లా నిమ్మాడలోని తన క్యాంప్ కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన ప్రజాదర్బార్‌లో ఆయన ఈ కీలక ప్రకటన చేశారు.

ఈ సందర్భంగా మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ, అర్హులైన లబ్ధిదారులు త్వరలోనే ఆన్‌లైన్‌లో తమ పేర్లను నమోదు చేసుకునేందుకు అవకాశం కల్పిస్తామని తెలిపారు. ప్రజల నుంచి అర్జీలు స్వీకరించిన అనంతరం ఆయన అధికారులతో మాట్లాడారు. గత ప్రభుత్వ వైఫల్యాల వల్ల అనేక రెవెన్యూ సమస్యలు పేరుకుపోయాయని, వాటిని పరిష్కరించేందుకు అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ప్రజా సమస్యలను త్వరితగతిన పరిష్కరించడమే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు.

## బండి సంజయ్‌నుబర్తరఫ్ చేయాలి

**మొదటిపేజీ తరువాయి**

బండి సంజయ్ కుమారుడు భగీరథ్ పోక్సో కేసులో అరెస్టైన నేపథ్యంలో ఆయన ఈ విమర్శలు చేశారు.రాష్ట్రంలో ఒక బాలికకు తీవ్ర అన్యాయం జరిగితే ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోకుండా మిన్నకుండిపోయిందని కేటీఆర్ ఆరోపించారు. కాంగ్రెస్, బీజేపీ పార్టీలు కలిసి బాధితురాలికి అన్యాయం చేయాలని చూశాయని విమర్శించారు. కానీ ఆ బాలికకు న్యాయం జరిగేలా బీఆర్ఎస్ పార్టీ మాత్రమే పోరాడిందని తెలిపారు. గత రెండున్నరేళ్లుగా తెలంగాణలో శాంతిభద్రతలు పూర్తిగా దిగజారాయని ఆరోపించారు. ప్రధాని మోదీ చెబుతున్న 'బేటీ పడావో.. బేటీ బచావో' నినాదం కేవలం మాటలకే పరిమితమైందని విమర్శించారు.దేశ చరిత్రలో బహుశా మొదటిసారి ఓ కేంద్రమంత్రి కుమారుడిపై లుకౌట్ సర్క్యులర్ ఇచ్చే పరిస్థితి వచ్చిందని కేటీఆర్ అన్నారు. బండి సంజయ్‌ను మంత్రి పదవి నుంచి తొలగించకపోతే ఈ కేసులో విచారణ సరిగా జరగదని అనుమానం వ్యక్తం చేశారు. తప్పు చేసిన వ్యక్తిని దాదాపు 9 రోజుల పాటు దాచిపెట్టింది కేంద్రమంత్రేనని ఆరోపించారు. బాధితురాలి తల్లిదండ్రులను భయభ్రాంతులకు గురి చేసి కేసును నీరుగార్చాలని చూశారన్నారు. ఇలాంటి వ్యక్తులు ఉన్నతమైన పదవుల్లో కొనసాగడం తెలంగాణ రాష్ట్రానికే గాక దేశానికే అవమానమని మండిపడ్డారు.

## నాలుగు కేటగిరీలుగా తెలంగాణ ఉద్యమకారులు

**మొదటిపేజీ తరువాయి**

సమావేశమై, అసలైన ఉద్యమకారులను నాలుగు కేటగిరీల కింద గుర్తించాలని తీర్మానించింది. ఈ ప్రక్రియను రాజకీయాలకు అతీతంగా, అత్యంత పారదర్శకంగా నిర్వహిస్తామని కమిటీ స్పష్టం చేసింది.సమావేశం అనంతరం కమిటీ తీసుకున్న నిర్ణయాలను మీడియాకు వెల్లడించారు. దీని ప్రకారం, తెలంగాణ ఉద్యమంలో ప్రాణాలు కోల్పోయిన అమరవీరులకు మొదటి ప్రాధాన్యం ఇవ్వనున్నారు. ఉద్యమ సమయంలో గాయపడిన వారిని రెండో కేటగిరీలో, అరెస్టులు, జైలు జీవితం, కేసులు ఎదుర్కొన్న వారిని మూడో కేటగిరీలో చేర్చనున్నారు. ఇక క్షేత్రస్థాయిలో ఉద్యమంలో చురుగ్గా పాల్గొన్న వారిని నాలుగో కేటగిరీ కింద గుర్తించనున్నారు. వీరిని గుర్తించేందుకు అప్పటి వార్తాపత్రికల క్లిప్పింగులను ఆధారంగా తీసుకోనున్నారు.గత ప్రభుత్వం కొద్దిమందికి మాత్రమే లబ్ధి చేకూర్చిందని, తమ ప్రక్రియ అలా ఉండదని కమిటీ తేల్చిచెప్పింది. ఉద్యమకారుల గుర్తింపునకు కఠినమైన ప్రమాణాలను రూపొందిస్తామని, సంక్షేమ పథకాలు, ప్రభుత్వ గౌరవం అందించేందుకు సమగ్ర డేటాబేస్ సిద్ధం చేస్తామని పేర్కొంది. 1969, 1972, 1996 నాటి ఉద్యమకారులతో పాటు వివిధ ఉద్యోగ, కుల, న్యాయవాద, కళాకారుల జేఏసీల నుంచి కూడా సూచనలు స్వీకరించాలని కమిటీ నిర్ణయించింది.అమరవీరుల జ్యోతి ప్రాంగణంలో కమిటీ కార్యాలయాన్ని ఏర్పాటు చేయాలని, త్వరలో అఖిలపక్ష సమావేశం నిర్వహించాలని, అలాగే అభిప్రాయ సేకరణ కోసం జిల్లాల పర్యటనలు చేపట్టాలని సమావేశంలో తీర్మానించారు. ఈ సమావేశంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్సీలు ప్రొఫెసర్ కోదండరాం, అద్దంకి దయాకర్ తదితరులు పాల్గొన్నారు.

## యాదాద్రి థర్మల్ ప్లాంట్‌లో అగ్నిప్రమాదం...

### యూనిట్-3లో ఎగసిపడిన మంటలు

**మే 17 (ప్రజావినికిడి):**

నల్గొండ జిల్లా దామరచర్లలో నిర్మాణ దశలో ఉన్న యాదాద్రి అల్ట్రా మెగా థర్మల్ పవర్ స్టేషన్‌లో ఆదివారం భారీ అగ్నిప్రమాదం సంభవించింది. ప్లాంట్‌లోని యూనిట్-3లో ఒక్కసారిగా మంటలు ఎగసిపడటంతో అక్కడ పనిచేస్తున్న కార్మికులు, ఇంజినీర్లు తీవ్ర భయాందోళనకు గురయ్యారు.

యూనిట్-3 పరిధిలోని టర్బైన్ డ్రైవెన్ బాయిలర్ ఫీడ్ పంప్ ఏరియాలో ఈ ఘటన చోటుచేసుకుంది. పంప్ వద్ద లూబ్రికేషన్ ఆయిల్ లీక్ కావడమే ప్రమాదానికి ప్రాథమిక కారణంగా అధికారులు అంచనా వేస్తున్నారు. చమురు లీకేజీ కారణంగా మంటలు వేగంగా వ్యాపించి, ప్లాంట్ ప్రాంగణమంతా దట్టమైన నల్లటి పొగ కమ్ముకుంది. ఈ ప్రమాదంలో పంప్ ఏరియాలోని కంట్రోల్ కేబుళ్లు, కొన్ని కీలకమైన వాల్వ్‌లు పూర్తిగా దగ్ధమయ్యాయి.

అయితే, ప్లాంట్ సిబ్బంది, అక్కడే ఉన్న అగ్నిమాపక యంత్రాలు వెంటనే అప్రమత్తమై మంటలను అదుపులోకి తీసుకువచ్చాయి. దీంతో బాయిలర్లు, మెయిన్ టర్బైన్లు వంటి ప్రధాన యంత్రాలకు ఎలాంటి నష్టం వాటిల్లకుండా పెను ప్రమాదం తప్పింది. ఈ ఘటనలో ఎవరికీ గాయాలు కాకపోవడంతో అధికారులు, సిబ్బంది ఊపిరి పీల్చుకున్నారు.

# బ్రాహ్మణుల సంక్షేమం కోసమే నిరంతరం కృషి

## : బ్రాహ్మణ పరిషత్ చైర్మన్ బసవరాజు శ్రీనివాస్..

**కొత్తపేట,(ప్రజావినికిడి):**
బ్రాహ్మణుల ఆత్మగౌరవం ఎక్కడ దెబ్బతిన్న పరిషత్ ముందు ఉంటుంది. రాష్ట్రంలో బ్రాహ్మణుల సంక్షేమం కోసం బ్రహ్మణ పరిషత్ నిరంతరం కృషి చేస్తుందని తెలంగాణ బ్రాహ్మణ పరిషత్ చైర్మన్ బసవరాజు శ్రీనివాస్ అన్నారు. ఆదివారం కొత్తపేటలో న్యూమారుతినగర్ లోని బాగ్యనగర్ బ్రాహ్మణ సొసైటీ అధ్యక్ష ప్రధాన కార్యదర్శి వై. భవాని,వైష్ణవి ప్రసాద్ ఆధ్వర్యంలో శ్రీపాద తెలంగాణ బ్రాహ్మణ కోపరేటివ్ క్రెడిట్ సొసైటీ ఇష్టాగోష్టి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ బ్రాహ్మణ పరిషత్ చైర్మన్ బసవరాజు శ్రీనివాస్.వైస్ చైర్మన్ పొన్నాడ సుబ్రహ్మణ్య ప్రసాద్ పాల్గొన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ పేద బ్రాహ్మణులకు ఆర్థిక,విద్యా,వైద్య సహాయాన్ని అందించేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఆందరూ కలిసి కట్టుగా ఉండి తమకు రావలసిన సంక్షేమ పథకాలను సాధించుకోవాలని సూచించారు. ప్రభుత్వ సహకారంతో బ్రహ్మణుల ఆచివృద్ధి ఆనేక సంక్షేమ కార్యక్రమాలు రూపొందిస్తామని తెలిపారు. బ్రాహ్మణుల ఆత్మగౌరవం ఎక్కడ దెబ్బతిన్న బ్రాహ్మణ పరిషత్ ముందు ఉంటుందని తెలిపారు.ఆనేక సంవత్సరాలు ఏపీలో విజయవంతం కొనసాగుతున్న బ్రాహ్మం క్రెడిట్ సొసైటీ పై అక్కడి వెళ్లి పూర్తి


బ్రాహ్మణ పరిషత్ చైర్మన్.వైస్ చైర్మన్లను సన్మానం చేస్తున్న వైష్ణవి ప్రసాద్ తదితరులు..

వివరాలు తెలుసుకొని మాన దగ్గర అమలు చేస్తామని తెలిపారు. తెలంగాణలో బ్రాహ్మణ క్రెడిట్ సొసైటీకి 100 కోట్ల నిధులు సమకూర్చే లక్ష్యంగా ముందుకు సాగుతాయని తెలిపారు. సొసైటికి నేను కూడా ఫండ్ ఇస్తానని తెలిపారు. రాష్టలో ఉన్న సంఘాల సహకారంతో పరిషన్ను బలోపేతం దేవీ సంక్షేమం పథకాలు అందించడంతో చరిత్రలో నిలబడే విధంగా కృషి చేస్తామని తెలిపారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాలను తిరిగి బ్రాహ్మణ సమాజ ఉన్నతి,సంక్షేము పునర్నిర్మాణం కోసం నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. ఈ సందర్భంగా భాగ్యనగర్ బ్రాహ్మణ సొసైటీ ప్రధాన కార్యదర్శి పెండ్యాల శేషసాయి వర ప్రసాద్ ఆధ్వర్యంలో చైర్మన్,వైస్ చైర్మన్ లను ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో బ్రాహ్మణ సంఘం రాష్ట్ర నాయకులు తులసి శ్రీనివాస్, జనార్ధన్ మూర్తి,వక్కలంక శ్రీనివాస్,దుడ్డు సుబ్రహ్మణం, వారణాసి వంశీ. చైతన్యపురి మాజీ కార్పొరేటర్ రంగ నర్సింహగుప్త, పప్పు వెంకట్,కర్రా మూర్తి, ఆంజకేయులు, అబ్బుర్,పటేల్ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ సంబంధం నేపథ్యంలో మేస్త్రి పై కత్తులతో దాడి

## మేస్త్రి జయరాం గొంతు కోసిన దుండగులు

**షాద్‌నగర్, (ప్రజావినికిడి):**


షాద్ నగర్ పట్టణంలో దారుణ ఘటన చోటుచేసుకుంది. గుర్తుతెలియని ఇద్దరు వ్యక్తులు మేస్త్రి జయరాంపై కత్తులతో దాడి చేసి,గొంతు కోసి పరారయ్యారు. తీవ్ర గాయాలతో కుప్పకూలిన జయరాంను స్థానికులు, పోలీసులు కలిసి వెంటనే షాద్‌నగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.పరిస్థితి విషమంగా ఉండటంతో అనంతరం హైదరాబాద్‌లోని ఉస్మానియా ఆసుపత్రికి రిఫర్ చేశారు.అక్రమ సంబంధం నేపథ్యంలోనే ఈ దాడి జరిగినట్లు తెలుస్తోంది.ప్రస్తుతం ఆయన పరిస్థితి అత్యంత విషమంగా ఉన్నట్లు సమాచారం. చౌదర్‌గూడ మండలం పెద్ద ఎలికిచర్ల గ్రామానికి చెందిన జయరాం గత కొన్నేళ్లుగా షాద్‌నగర్‌లో నివాసం ఉంటూ మేస్త్రి పనులు చేసుకుంటూ భార్య,పిల్లలను పోషిస్తున్నాడు.ఆదివారం తెల్లవారుజామున హాజిపల్లి రోడ్డులో గల శివరాం నాయక్ ఆసుపత్రి సమీపంలో ఉండగా ఇద్దరు వ్యక్తులు అక్కడికి చేరుకుని అకస్మాత్తుగా కత్తులతో దాడి చేసినట్లు ప్రత్యక్ష సాక్షులు తెలిపారు.దుండగులు జయరాంను విచక్షణారహితంగా పొడిచి,గొంతు కోసి అక్కడి నుంచి పరారయ్యారు.సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని ఆధారాలు సేకరించారు.పాత కక్షలా..?వ్యక్తిగత విభేదాలా..?లేక మరేదైనా కారణమా..?అక్రమ సంబంధం నేపథ్యంలో అనే కోణాల్లో పోలీసులు విచారణ చేపట్టారు. పట్టణంలో నడిబొడ్డున జరిగిన ఈ దారుణ ఘటన స్థానికుల్లో భయాందోళనలకు గురిచేసింది. విశ్వసనీయ సమాచారం ప్రకారం అక్రమ సంబంధాల నేపథ్యంలోని ఈ గొడవ జరిగినట్టు తెలుస్తుంది.

# తెలంగాణ ఎప్ సెట్ ఫలితాలలో విజ్ఞాన్ విజయభేరి..

## రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించిన కళాశాల విద్యార్థులు..

## విద్యార్థులను అభినందించిన ప్రిన్సిపల్ వి. విశ్వనాథ్

**షాద్ నగర్,(ప్రజావినికిడి):**
తెలంగాణ ప్రభుత్వం ఆదివారం ప్రకటించిన ఎప్ సెట్ -2026 ఫలితాలలో ఎంపీసీ స్ట్రీమ్ లో షాద్ నగర్ విజ్ఞాన్ జూనియర్ కళాశాలకు చెందిన విద్యార్థులు సత్తా చాటారు. ఈ ఫలితాలలో కళాశాల విద్యార్థి ఎం.రాజేశ్వరి రాష్ట్రస్థాయిలో 8677 వ ర్యాంకు, జి.చరణ్ 11703 ర్యాంకు, బైపీసీ స్ట్రీమ్ లో ఎం. సహస్ర 11977 ర్యాంక్ సాధించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ వి.విశ్వనాథ్ తెలిపారు. కార్పోరేట్ స్థాయిలో ర్యాంకులు సాధించిన విద్యార్థులను కళాశాల ప్రిన్సిపల్ విశ్వనాథ్ తో పాటు కళాశాల యాజమాన్యం, అధ్యాపక బృందం అభినందనలు తెలిపారు.




# ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక 99 రోజులలో భాగంగా

## షాద్ నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యా వారోత్సవాల ముగింపు వేడుకలు





**షాద్ నగర్,(ప్రజావినికిడి):**
ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యచరణలో భాగంగా మే 11 నుంచి మే 17 2026 వరకు నిర్వహించిన విద్యా వారోత్సవాల ముగింపు ఉత్సవాలు ఆదివారం ప్రభుత్వ డిగ్రీ కళాశాల,షాద్ నగర్ లో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలు జరిగాయి,అలాగే వివిధ విశ్వవిద్యాలయాల్లో పోస్ట్ గ్రాడ్యుయేషన్ చేస్తున్న ప్రతిభావంతులైన విద్యార్థుల్ని కళాశాల సన్మానించింది.
ఉత్తమ ప్రతిభా విద్యార్థులుగా గుర్తించబడినవారి పేర్ల లో ఎమ్మెస్సీ రసాయనశాస్త్రం అభ్యసిస్తున్న దశరథ్,హరివెన్నెలమహాలక్ష్మి, శ్రీ వాణి,ఎంబీఏ అభ్యసిస్తున్న గాయత్రి, దశరథ్,ఎండీ.అలీ అన్సారీ,ఎంఏ, తెలుగు చదువుతున్న మురారి ఉన్నారు. అలాగే జాతీయ స్థాయి చెస్ క్రీడాకారుడు పూర్వ విద్యార్థి వానరసి జగన్ ను కూడా కళాశాల ప్రిన్సిపాల్ ఇతర అధ్యాపకులు సన్మానించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కమల విద్యార్థులకు అభ్యర్థనగా,డిగ్రీ కాలంలోనే ఒక స్పష్టమైన లక్ష్యాన్ని నిర్ణయించి దాన్ని సాధించేందుకు నిరంతరం కృషి చేయమని సూచించారు. తపనతో కొనసాగితే విద్యార్థులు తమ ఇష్టమైన రంగంలో ఉన్నత స్థాయికి చేరుకుంటారని వారు అన్నారు.వైస్ ప్రిన్సిపాల్ పాలాది శ్రీనివాసులు పోస్ట్ గ్రాడ్యుయేషన్ చేస్తున్న యూనివర్సిటీలలోని మంచి గ్రంథాలయ వనరులను వినియోగించి,పోస్ట్ గ్రాడ్యుయేషన్ సమయంలోనే వివిధ పోటీ పరీక్షల కోసం సన్నద్ధమవ్వాలని,అది తదుపరి ఉద్యోగ అవకాశాలను పెంచుతుందని సూచించారు. ఈ కార్యక్రమంలో శాంతి,రవి ప్రసాద్, దేవయ్య, సత్యనారాయణ,జయ కాగడా, అనురాధ,నదిరా తదితర విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎప్ సెట్ ఫలితాలలో షాద్ నగర్ విశ్వభారతి విజయకేతనం..

## రాష్ట్రస్థాయిలో 710 వ ర్యాంకు సాధించిన శుశాంక్ రెడ్డి

## సత్తా చాటిన మరో నలుగురు విద్యార్థులు.. - విద్యార్థులకు ప్రిన్సిపల్ శివకుమార్ అభినందన










**షాద్ నగర్,(ప్రజావినికిడి):**
తెలంగాణ ప్రభుత్వం ఆదివారం ప్రకటించిన ఎప్ సెట్ -2026 ఫలితాలలో బైపిసి స్ట్రీమ్ లో షాద్ నగర్ విశ్వభారతి జూనియర్ కళాశాలకు చెందిన విద్యార్థులు సత్తా చాటారు. ఈ ఫలితాలలో ఈ కళాశాల విద్యార్థి ఎం.సుశాంక్ రెడ్డి రాష్ట్రస్థాయిలో 710 వ ర్యాంకులు సాధించి కళాశాల కీర్తిని పెంచాడు. అదేవిధంగా మరో నలుగురు విద్యార్థులు గౌరవ సింగ్ 5789, టి.సోనీ 9709, జునైరా మెహ్వాష్ 9935, ఎం.అక్షిత 10259 ర్యాంకులను సాధించారు. ర్యాంకులు సాధించిన విద్యార్థులను కళాశాల ప్రిన్సిపల్ శివకుమార్ తో పాటు కళాశాల యాజమాన్యం, అధ్యాపక బృందం అభినందించారు.



# ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి సిఫారసుతో మంజూరైన సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

## చౌదరిగూడ మండలంలో లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ చేసిన మండల ప్రజాప్రతినిధులు,బీఆర్ఎస్ నాయకులు





**షాద్ నగర్,(ప్రజావినికిడి):**
షాద్ నగర్ నియోజకవర్గంలోని జిల్లెడ్ చౌదరి గూడ మండల కేంద్రంలో ఉమ్మడి పాలమూరు జిల్లా ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి సిపారసుతో మంజూరైన ఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్దిదారులకు పంపిణి చేశారు. మండల ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ నాయకులు..చౌదరిగూడ మండలం లోని ఇంద్రనగర్ గ్రామానికి చెందిన మొరంబాయి శ్రీను,తుమ్మలపల్లి గ్రామానికి చెందిన బంగారు రాములమ్మ,వనం పల్లి గ్రామానికి చెందిన కావాలి సునీత,సభవత్ శ్రీను తదితరులకు మంజూరైనా 93,500 విలువగల చెక్కులను పంపిణి చేశారు. తన సిపారసుతో మంజూరైనా చెక్కులను అందించినందుకు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డికి చెక్కులు తీసుకున్న లబ్ధిదారులు ధన్యవాదములు తెలుపడం జరిగింది. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ డైరెక్టర్ జబ్బార్,మాజీ బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కోనేరి నర్సింగ్ రావు,జిల్లెడ్ చౌదరి గూడ మండల మాజీ సర్పంచ్ల సంఘం అధ్యక్షులు మీదిగడ్డ బాబురావు,సర్పంచ్ లు మల్కాపహాడ్ గ్రామ సర్పంచ్ రవీందర్ నాయక్,ముష్టి పల్లి గ్రామ సర్పంచ్ కన్న జంగయ్య,ఇంద్ర నగర్ గ్రామ సర్పంచ్ తనయుడు అక్రమ్,చింతకుంట గ్రామ సర్పంచ్ దేవి రాంచరణ్,ఉప సర్పంచ్లు ముష్టిపల్లి గ్రామ ఉపసర్పంచ్ కన్న మల్లేష్, ఇంద్రానగర్ గ్రామ ఉప సర్పంచ్ శేఖర్,తుమ్మలపల్లి గ్రామ ఉప సర్పంచ్ పిట్టా చంద్ర శేఖర్,చింత కుంట గ్రామ మాజీ సర్పంచ్ హరి నాయక్,మాజీ ఎంపీటీసీ రమేష్,బిఆర్ఎస్ నాయకులు రమేష్ నాయక్,శ్రీనివాస్ రెడ్డి,నల్ల కంటి దశరథం,లింగని నర్సింలు,రమేష్ యాదవ్,ఇంద్రనగర్ శివకుమార్ గౌడ్,బంగారు రాంచెంద్రయ్య,అంకం శేఖర్,వినోద్ నాయక్,సి.జిల్లెడ్ గ్రామ కమిటీ అధ్యక్షులు చించేటి ప్రకాష్,ఇంద్రనగర్ గ్రామ కమిటీ అధ్యక్షులు జబ్బార్,గుంజల్ పహాడ్ గ్రామ కమిటీ అధ్యక్షులు తిమ్మాయాపల్లి లాలు,చింత కుంట గ్రామ అధ్యక్షులు మన్యనాయక్,శ్రీరాములు యాదవ్,యాదయ్య గౌడ్, బాలరాజ్,మండల్ సోషల్ మీడియా ఇంచార్జి సత్యం ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో విద్యా విజయోత్సవం

## 10వ తరగతిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సన్మానం





**వాజేడు, మే18,(ప్రజావినికిడి):** ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ విద్యా వారోత్సవాలలో భాగంగా విద్య విజయోత్సవ 10వ,తరగతిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు వాజేడు మండలంలో 2025- 26 విద్యా సంవత్సరంలో పాసైన విద్యార్థులలో మొదటి ముగ్గురు విద్యార్థులకు సాల్వలతో తల్లిదండ్రుల సమక్షంలో సత్కరించడమైనది. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి శాఖ అధికారి శ్రీకాంత్ నాయుడు, మాట్లాడుతూ, మీ భవిష్యత్తు కోసం ప్రణాళిక వేసుకోవడం ఒక కష్టమైన పనిలా అనిపించవచ్చు కానీ సరైన కెరియర్ మార్గదర్శకత్వం, ఆలోచనత్మకమైన విధానంతో మీరు విజయవంతమైన భవిష్యత్తుకు పునాది వేసుకోవాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి తేజవతి వెంకటేశ్వరరావు, మాట్లాడుతూ విద్యార్థులు భవిష్యత్తు మార్గ నిర్దేశకులు అని పాఠశాల విద్యానుండే ఉన్నతంగా చదివి మంచి భవిష్యత్తుకును ఏర్పరచుకోవాలని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో వాజేడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు కోరిక స్వరూప్ సింగ్,శ్రీకాంత్, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# బ్రాహ్మణ సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

**: బ్రాహ్మణ పరిషత్ చైర్మన్ బసవరాజు శ్రీనివాస్**

**భాగ్యనగర్ బ్రాహ్మణ సొసైటీ ఆధ్వర్యంలో నూతన చైర్మన్, వైస్ చైర్మన్లకు ఘన సన్మానం..**

**శ్రీపాద తెలంగాణ బ్రాహ్మణ కో-ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ 'ఇష్టాగోష్ఠి' కార్యక్రమం విజయవంతం..**



**ఎల్బీనగర్,(ప్రజావినికిడి):** తెలంగాణలోని బ్రాహ్మణుల సంక్షేమానికి, వారి సామాజిక,ఆర్థిక ఎదుగుదలకు ప్రభుత్వం పూర్తి స్థాయిలో కట్టుబడి ఉందని రాష్ట్ర బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ నూతన చైర్మన్ బసవరాజు శ్రీనివాస్ అన్నారు. ఆదివారం కొత్తపేట,న్యూ మారుతినగర్ లోని భాగ్యనగర్ బ్రాహ్మణ భవనంలో భాగ్యనగర్ బ్రాహ్మణ సొసైటీ ఆధ్వర్యంలో నూతనంగా నియమితులైన బ్రాహ్మణ పరిషత్ చైర్మన్ బసవరాజు శ్రీనివాస్,వైస్ చైర్మన్ పొన్నాడ సుబ్రహ్మణ్య ప్రసాద్ ల సన్మాన కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా శ్రీపాద తెలంగాణ బ్రాహ్మణ కో-ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ ఆధ్వర్యంలో ప్రత్యేక 'ఇష్టాగోష్ఠి' కార్యక్రమాన్ని కూడా నిర్వహించారు. బ్రాహ్మణ పరిషత్ చైర్మన్ బసవరాజు శ్రీనివాస్ మాట్లాడుతూ,

ప్రభుత్వం నాపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా, రాష్ట్రంలోని పేద బ్రాహ్మణ కుటుంబాలకు సంక్షేమ పథకాలు అందేలా చూస్తాను. బ్రాహ్మణ సమాజం ఆర్థికంగా బలోపేతం కావడానికి క్రెడిట్ సొసైటీల పాత్ర ఎంతో కీలకం. మనమందరం ఐక్యంగా ఉండి సమాజ అభివృద్ధికి తోడ్పడాలి."అని అన్నారు. బ్రాహ్మణ పరిషత్ వైస్ చైర్మన్ పొన్నాడ సుబ్రహ్మణ్య ప్రసాద్ మాట్లాడుతూ,

"బ్రాహ్మణ సమాజంలోని అర్హులైన ప్రతి ఒక్కరికీ పరిషత్ ద్వారా లబ్ధి చేకూర్చడమే మా లక్ష్యం. భాగ్యనగర్ బ్రాహ్మణ సొసైటీ అందిస్తున్న సామాజిక సేవలు ఎంతో అభినందనీయం. భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలకు మా వంతు సహకారం అందిస్తాం."అని అన్నారు. ఈ కార్యక్రమంలో భాగ్యనగర్ బ్రాహ్మణ సొసైటీ ప్రధాన కార్యదర్శి పెండ్యాల శేషసాయి వరప్రసాద్ (వైష్ణవీ ప్రసాద్), అధ్యక్షురాలు వై. భవాని, ప్రతినిధులు డీ.ఎస్.ఎన్.శాస్త్రి, వెంకట్ పప్పు మరియు పెద్ద సంఖ్యలో బ్రాహ్మణ సంఘాల నాయకులు, సభ్యులు పాల్గొన్నారు. నూతన చైర్మన్, వైస్ చైర్మన్లను సొసైటీ ప్రతినిధులు శాలువాలు, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. అనంతరం విచ్చేసిన భక్తులకు, సభ్యులకు మహా అన్నదాన (భోజన) కార్యక్రమం నిర్వహించారు.

# సాధారణ ఖైదీలతోనే భగీరథ్

## విచారణ ఖైదీలు ఉండే బ్యారక్ కేటాయింపు



**హైదరాబాద్/ కుషాయిగూడ, మే 17(ప్రజావినికిడి):** పోక్సో కేసులో జ్యుడీషియల్ కస్టడీకి వచ్చిన బండి సాయి భగీరథ్‌ను చర్లపల్లి సెంట్రల్ జైలు అధికారులు సాధారణ ఖైదీలతోనే ఉంచారు. ఎలాంటి ప్రత్యేక సదుపాయాలూ కల్పించకుండా.. విచారణ ఖైదీలు ఉండే బ్యారక్‌నే ఆయనకు కేటాయించారు. పోక్సో కేసులో నిందితుడిగా ఉన్న భగీరథ్‌కు కోర్టు రెండు వారాలు రిమాండ్ విధించిన విషయం తెలిసిందే. ఈ మేరకు పోలీసులు శనివారం అర్ధరాత్రి తర్వాత రెండు గంటల సమయంలో భగీరథ్‌ను చర్లపల్లి జైలుకు తీసుకువెళ్లారు. జైలు అధికారులు దాదాపు గంటపాటు ఆయనకు సాధారణ వైద్య పరీక్షలు, ఇతర ఫార్మాలిటీలు పూర్తి చేశారు. తర్వాత నేరుగా విచారణ ఖైదీలు ఉండే బ్యారక్‌కు తరలించారు. భగీరథ్‌కు ఎలాంటి 'ప్రత్యేక' సదుపాయాలు కల్పించలేదని చర్లపల్లి జైలు అధికారులు తెలిపారు. అయితే భగీరథ్‌ను ఉంచిన బ్యారక్‌లోని విచారణ ఖైదీలు కాకుండా ఇతర ఖైదీలెవరూ అటువైపు వెళ్లకుండా ఏర్పాటు చేశారని, జైళ్లశాఖ ఉన్నతాధికారులు ఈ మేరకు సిబ్బందికి స్పష్టమైన సూచనలు ఇచ్చారని సమాచారం. ఇక జైలులో ఖైదీలకు రోజువారీగా ఇచ్చే అల్పాహారం తీసుకోలేదని, ఆదివారం పెట్టే మాంసాహార భోజనాన్ని తినలేదని సమాచారం. జైలు క్యాంటీన్ నుంచి తెప్పించుకున్న పాలు, బ్రెడ్డు తిని సరిపెట్టుకున్నట్టు తెలిసింది. కాగా, భగీరథ్ కేసులో దర్యాప్తు, సేకరించిన ఆధారాలు, నిందితుడి నుంచి తెలుసుకోవాల్సిన అంశాలు, సేకరించాల్సిన ఆధారాలపై సిట్ అధికారి రితిరాజ్, ఇతర ఉన్నతాధికారులు ఆదివారం సమీక్షించారు. భగీరథ్ నుంచి స్వాధీనం చేసుకున్న ఐఫోన్‌ను సాంకేతిక ఆధారాల కోసం ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబ్ (ఎఫ్ఎస్ఎల్)కు పంపించాలని నిర్ణయించారు. బాధిత బాలిక తల్లి వాంగ్మూలం నమోదు సమయంలో న్యాయస్థానంలో అందచేసిన సాక్ష్యాధారాలను కూడా ఎఫ్ఎవీసఎల్‌కు పంపిస్తున్నామని ఉన్నతాధికారులు వెల్లడించారు. ఇక బండి భగీరథ్‌ను పది రోజుల పోలీసు కస్టడీకి ఇవ్వాలని కోరుతూ పేట్ బషీరాబాద్ పోలీసులు కోర్టులో పిటిషన్ వేయనున్నారు. దీనిపై కసరత్తు జరుగుతోందని, 19న కోర్టులో కస్టడీ పిటిషన్ వేసే అవకాశం ఉందని ఉన్నతాధికారులు తెలిపారు. భగీరథ్ అరెస్టు, రిమాండ్ హడావుడిగా జరిగిన నేపథ్యంలో.. ఆయన నుంచి అవసరమైన వివరాలు సేకరించకపోయామని, కస్టడీలోకి తీసుకుని విచారిస్తే కీలక వివరాలు, ఆధారాలు లభించే అవకాశం ఉందని వివరించారు. బాధితురాలు ఫిర్యాదులో ఆరోపణలు చేసిన ప్రదేశాలకు నిందితుడిని తీసుకెళ్లి సీన్ రీకన్‌స్ట్రక్షన్ సైతం చేస్తామని అధికారులు చెబుతున్నారు. ఈ కేసుకు సంబంధించి బాలిక తల్లి ఫిర్యాదులో పేర్కొన్న మాజీ జర్నలిస్టు సంగప్ప, కేంద్రమంత్రి బండి సంజయ్ నుంచీ దర్యాప్తు అధికారులు వాంగ్మూలాలు సేకరించే అవకాశం ఉందని సమాచారం.

# గురుకులాలు, హాస్టళ్లపై సర్కార్ ప్రత్యేక దృష్టి

## డైట్, కాస్మొటిక్ చార్జీల కోసం 221.24 కోట్ల విడుదల

**హైదరాబాద్, మే 17(ప్రజావినికిడి):** రాష్ట్రంలోని గురుకులాలు, సంక్షేమ హాస్టళ్ల నిర్వహణను మరింత బలోపేతం చేయడంపై సర్కార్ ప్రత్యేక దృష్టి సారించింది. విద్యార్థులకు డైట్(భోజన), కాస్మొటిక్ చార్జీలతో పాటు హాస్టల్ భవనాల అద్దెను సకాలంలో చెల్లించేందుకు వీలుగా ఇకపై ప్రతినెలా నిధులను విడుదల చేయాలని నిర్ణయించింది. ఇందుకుగానూ ఆదివారం రూ. 221.24కోట్ల నిధులు విడుదల చేసింది. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సంక్షేమశాఖలతో పాటు విద్యాశాఖ పరిధిలో నడిచే సంస్థలకు ఈ నిధులు వినియోగించనుంది. నిధుల విడుదలలో దాదాపు తొమ్మిది నెలల నుంచి నెలకొన్న జాప్యాన్ని అధిగమించేలా.. ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారని సంబంధిత వర్గాలు తెలిపాయి. మొదట మూడు నెలలకోసారి చెల్లించే పద్ధతిని ప్రవేశపెట్టి, ప్రస్తుతం దాన్ని నెలవారీ చెల్లింపుల ప్రక్రియగా మార్చారని వెల్లడించాయి. తద్వారా విద్యార్థులకు హాస్టళ్లలో మెరుగైన మౌలిక సదుపాయాలు సమకూరుతాయని అధికారులు తెలిపారు.

# నీట్ పై చిత్తశుద్ధేది?

**ఆ విభాగంలో సగం పోస్టులు ఖాళీ**

**అమల్లోకి రాని ఇస్రో మాజీ చీఫ్ (కె. రాధాకృష్ణన్ సిఫారసులు**

**తరచూ పోటీ పరీక్షల ప్రశ్నా పత్రాల లీకేజీలు**

**వ్యవస్థను సరిదిద్దకుండా..తాత్కాలికి ఉపశమన చర్యలు**

**అందోళనలో అభ్యర్థులు**







**న్యూఢిల్లీ (ప్రజావినికిడి):** నీట్-యూజీ పేపర్ లీక్ వివాదం తర్వాత పరిపాలనా సంస్కరణలు ప్రారంభిం చినప్పటికీ, నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్టీఏ) అగ్రస్థాయిలో తీవ్రమైన సిబ్బంది కొరతను ఎదుర్కొంటోంది. 2024 పేపర్ లీక్ తర్వాత, ఏజెన్సీలో 16 కొత్త సీనియర్ పదవులను సృష్టించారు, కానీ వీటిలో సగం పదవులు ఖాళీగానే ఉన్నాయి. ఇటీవల 2026 నీట్-యూజీ పేపర్ లీక్ తర్వాత, కేంద్ర ప్రభుత్వం నలుగురు కొత్త సీనియర్ అధికారులను నియమించింది. కానీ ఇది ఏజెన్సీలో ఉన్న నిర్మాణాత్మక సవాళ్లను పూర్తిగా పరిష్కరిం చలేకపోతోంది.

### కొత్త అధికారులు వీరే

ప్రభుత్వం 1998 బ్యాచ్ ఇండియన్ స్టాటిస్టికల్ సర్వీస్ (ఐఎస్ఎస్) అధికారిణి అనుజా బాపత్‌ను, 2004 బ్యాచ్ ఇండియన్ రెవెన్యూ సర్వీస్ (ఐఆర్ఎస్) అధికారిణి రుచితా విజయ్‌ను ఎన్టీఏ లో జాయింట్ సె క్రెటరీలుగా నియమించింది. అదనంగా 2013 బ్యాచ్ ఇండియన్ రెవెన్యూ సర్వీస్ (ఐఆర్ఎస్ ) అధికారి ఆకాష్ జైన్ , ఇండియన్ ఆడిట్ అండ్ అకౌంట్స్ సర్వీస్ (ఐఏఅండ్ ఏఎస్) అధికారి ఆదిత్య రాజేంద్ర భోజ్‌గడియా కేంద్ర డిప్యుటేషన్‌పై జాయింట్ డైరెక్టర్లుగా నియమితులయ్యారు.

### రాధాకృష్ణన్ కమిటీ నివేదిక

2024 అక్టోబర్‌లో నీట్-యూజీ పేపర్ లీక్ వివాదం వెలుగులోకి వచ్చిన తర్వాత ఎన్టీఏ నిర్మాణంలో ప్రధాన మార్పులు జరిగాయి. ఇస్రో మాజీ చీఫ్ కె. రాధాకృష్ణన్ నేతృత్వంలోని ఉన్నత స్థాయి కమిటీ ఈ ఏజెన్సీలో సమగ్ర సంస్కరణలను సిఫారసు చేసింది. ఆ సిఫారసుల ఆధారంగా ఎనిమిది డైరెక్టర్ , మరో ఎనిమిది జాయింట్ డైరెక్టర్ స్థాయి పోస్టులతో సహా మొత్తం 16 కొత్త పోస్టులను సృష్టించారు. ఎన్టీఏలో ఒక్కో డైరెక్టర్ స్థాయి అధికారి నేతృత్వంలో 10 ఫంక్షనల్ వర్టికల్స్‌ను ఏర్పాటు చేయడం, శాశ్వత , జవాబుదారీ సిబ్బంది వ్యవస్థను అభివృద్ధి చేయడంతో పాటు కాంట్రాక్ట్ ఉద్యోగులపై ఆధారపడటాన్ని తగ్గించడం వంటి అవసరాలను కూడా రాధాకృష్ణన్ కమిటీ సిఫార్సు చేసింది.

### పోస్టులు ఖాళీ

ఈ ఏజెన్సీని పర్యవేక్షించడానికి ఒక బలమైన పాలక మండలిని ఏర్పాటు చేయాలని కూడా కమిటీ సిఫారసు చేసింది. అయితే, సంస్కరణల ప్రక్రియ ఆశించిన వేగంతో ముందుకు సాగలేదు. 2025 మార్చిలో రాజ్యసభకు అందించిన సమాచారం ప్రకారం, ఎనిమిది జాయింట్ డైరెక్టర్ స్థాయి పదవులలో మొదటి మూడు పోస్టుల్ని అర్చన శుక్లా, అమిత్ కుమార్ , శివాని (2024 డిసెంబర్ లో) పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఆ తర్వాత ఆకాష్ జైన్ , ఆదిత్య రాజేంద్ర భోజ్‌గడియా నియామకంతో మొత్తం ఐదు జాయింట్ డైరెక్టర్ పదవులు భర్తీ కాగా, మూడు ఖాళీగా ఉన్నాయి. ఇప్పటివరకు ఎనిమిది డైరెక్టర్ స్థాయి పదవులలో కేవలం మూడు మాత్రమే భర్తీ అయ్యాయి. సందీప్ కుమార్ మిశ్రా డిసెంబర్ 2024లో నియమితులయ్యారు, కాగా పవన్ కుమార్ శర్మ , విజయకుమార్ వినాయక్ రావు పాటిల్ మార్చి 2025లో పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఎన్టీఏ ఉన్నత పరిపాలనా నిర్మాణంలో 50 శాతం పోస్టులు ఖాళీగా ఉండటం ఆందోళన కలిగించే విషయమని నిపుణులు భావిస్తున్నారు, ప్రత్యేకించి ఈ సంస్థ నీట్, జేఈఈ దేశంలోని అత్యంత ముఖ్యమైన పోటీ పరీక్షలను నిర్వహిస్తున్నందున ఇది మరింత ఆందోళన కలిగిస్తోంది.

### కాంట్రాక్ట్ ఉద్యోగులే బలహీనత

రాధాకృష్ణన్ కమిటీ తన నివేదికలో కాంట్రాక్ట్ ఉద్యోగులపై అధికంగా ఆధారపడటాన్ని ఏజెన్సీ యొక్క ప్రధాన బలహీనతగా గుర్తించింది . ఇది పరీక్షా విధానంలో అవకతవకలకు ఆస్కారం పెంచుతుందని హెచ్చరించింది. ఏజెన్సీ పరిపాలనా సామర్థ్యాన్ని బలోపేతం చేయడానికి ఇటీవలి నియామకాలు ఒక అవసరమైన చర్యగా పరిగణించబ డుతున్నప్పటికీ, ఖాళీ పోస్టులను భర్తీ చేయడంలో జరుగుతున్న జాప్యంతో కేంద్ర ప్రభుత్వం ,ఎన్టీఏ రెండింటికీ తీవ్రమైన ప్రశ్నలను లేవనెత్తుతోంది. ఎనిమిది ఖాళీ పోస్టులను త్వరగా భర్తీ చేయాలని ప్రభుత్వంపై ఒత్తిడి పెరుగుతోంది.

### కేంద్రం నిర్లక్ష్యం

కేంద్రప్రభుత్వంలో ఖాళీగా ఉన్న పోస్టుల భర్తీ గురించి పార్లమెంట్ లో చాలా సంవత్సరాలుగా ప్రస్తావన వస్తూనే ఉంది. కానీ ప్రభుత్వం స్పందించట్లేదు. పరీక్షల నిర్వహణ సకాలంలో సక్రమంగా జరగట్లేదు. ప్రభుత్వ శాఖల్లో లక్షలాది పోస్టులు ఖాళీగా ఉంటుండగా, మరోవైపు సిబ్బందిని ఉద్యోగ విరమణలు చేసుకోవాలని ప్రోత్సహిస్తోంది. తమకు అనుకూలమైన కీలకమైన స్థానాల్లో పోస్టుల్ని తమవారితో భర్తీ చేసేసి, కింది స్థాయి పోస్టులను కాంట్రాక్ట్ ఉద్యోగుల నియామకాలు చేయటానికి మాత్రమే చర్యలు తీసుకుంటోందని ఉద్యోగ సంఘాలు ఆరోపిస్తున్నాయి. ఇలాంటి బాధ్యత లేని నిర్ణయాలవల్లే తాము నష్టపోతున్నామని పోటీ పరీక్షలు రాసిన అభ్యర్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.
నీట్-జేఈఈ పరీక్షలసన్నద్ధతపై కేంద్ర విద్యాశాఖ వ్యవహారశైలి మీద పలు అనుమానాలు, సందేహాలు వ్యక్తమవుతున్నాయి. లక్షలాది మంది అభ్యర్థుల జీవితాలతో చెలగాటమాడేలా ప్రశ్నాపత్రాలు లీకవుతున్నా, మరోసారి పరీక్షలు నిర్వహించటానికి మోడీ సర్కార్ శ్రద్ధ చూపుతుందే తప్ప, విద్యాశాఖలో ఉన్న లోపాల సవరణపై దృష్టిపెట్టడం లేదన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఫలితంగా విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, కుటుంబసభ్యులు ఆవేదన, ఆందోళనలు వ్యక్తం చేస్తున్నా వాటిని పట్టించు కుంటున్న దాఖలాలు లేవు.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక



# 'డార్లింగ్.. నీ కోసం పేపర్ లీక్ చేస్తా'.. విద్యార్థినితో ప్రొఫెసర్ ఆడియో లీక్





**ఢిల్లీ :** నీట్ పేపర్ లీక్ వ్యవహారం ఇప్పుడు దేశం మొత్తం తీవ్ర చర్చనీయాంశంగా మారిన వేళ.. ఈ ఘటనకు సంబంధించి అనేక విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. ఈ క్రమంలోనే తాజాగా ఓ ప్రొఫెసర్.. ఒక విద్యార్థినితో మాట్లాడిన ఫోన్ కాల్ ఆడియో లీక్ అయింది. అందులో ఆ విద్యార్థిని పట్ల అసభ్యకరంగా మాట్లాడిన ఆ ప్రొఫెసర్.. డార్లింగ్.. నీ కోసం పేపర్ లీక్ చేస్తా అంటూ పేర్కొనడం గమనార్హం. దీంతో రంగంలోకి దిగిన పోలీసులు అతడిని అరెస్ట్ చేసి విచారణ జరుపు తున్నారు. దేశవ్యాప్తంగా సంచలనం రేపుతున్న నీట్ యూజీ పేపర్ లీక్ ఘటనలో దర్యాప్తు ముమ్మరం అయింది. దేశంలోని వివిధ రాష్ట్రాలకు చెందిన నిందితులను ఒక్కొక్కరుగా పోలీసులు అరెస్ట్ చేస్తున్నారు. నీట్ పేపర్ తయారీ దగ్గరి నుంచి.. లీక్ కావడం వరకు అన్ని స్థాయిల్లో అవకతవకలకు పాల్పడిన నింది తులను పట్టుకునేందుకు చర్యలు చేపట్టారు. ఈ క్రమంలోనే చిన్న చిన్న ఆధారాలను కూడా వదలకుండా.. విచారణ జరుపుతున్నారు. ఈ నేపథ్యంలోనే తాజాగా ఓ వ్యవహారం వెలుగులోకి వచ్చింది. పరీక్షలకు ముందు ఓ ప్రొఫెసర్ విద్యార్థినితో అసభ్యకరంగా మాట్లాడినట్లు ఆరోపణలు రాగా.. విచారణ చేపట్టిన పోలీసులు ఆ ప్రొఫెసర్‌ను అరెస్ట్ చేశారు. అయితే ఈ ఘటన నీట్ పేపర్ లీకేజీకి సంబంధం లేకపోయినా.. విద్యార్థినిని వేధించడం, పేపర్ లీక్ చేస్తానని చెప్పడం వంటి వాటిపై దర్యాప్తు చేస్తున్నారు.

ఉత్తర్‌ప్రదేశ్‌కు చెందిన ఒక ప్రొఫెసర్.. విద్యార్థినిపై వేధింపులకు దిగాడు. ఫోన్‌లోనే అసభ్యకరంగా మాట్లాడుతూ.. ఆమెను తీవ్ర మానసిక వేదనకు గురి చేశాడు. లఖ్‌నవూ యూనివర్సిటీకి చెందిన 40 ఏళ్ల అసిస్టెంట్ ప్రొఫెసర్ పరమ్‌జిత్ సింగ్ ఆడియో క్లిప్ వైరల్ కావడంతో.. దాని ఆధారంగా పోలీసులు ఆయనను అరెస్ట్ చేశారు. బీఎస్సీ విద్యార్థినితో మాట్లాడిన పరమ్‌జిత్ సింగ్.. ఆమెను తన వద్దకు రప్పించుకునేందుకు అన్ని రకాల ప్రయత్నాలు చేశాడు. అంతేకాకుండా డార్లింగ్.. నీకోసం పేపర్ లీక్ చేస్తా అంటూ ఫోన్ కాల్‌లోనే మాట్లాడటంతో వ్యాఖ్యలు చేశారు. అయితే ఎగ్జామ్స్‌కు ముందు తన వద్దకు రావాలని, తనను కలవాలని ఆ ప్రొఫెసర్.. విద్యార్థినిపై వేధింపులకు దిగాడు. అయితే తాను పరీక్షల కోసం బాగా చదువుకున్నానని.. సిలబస్ మొత్తం కూడా పూర్తి చేశానని ఆ విద్ష?ృర్థిని సమాధానం ఇచ్చింది. అయినప్పటికీ పరమ్‌జిత్ సింగ్ నుంచి ఆమెకు వేధింపులు ఆగలేదు. దీంతో తీవ్ర మనస్తాపానికి గురైన ఆ యువతి.. లఖ్‌నవూ యూనివర్సిటీ అధికా రులకు పరమ్‌జిత్ సింగ్‌పై ఫిర్యాదు చేసింది. ఈ క్రమంలోనే యూనివర్సిటీ అధికారులు ఇచ్చిన సమాచారంతో రంగంలోకి దిగిన పోలీసులు.. పరమ్‌జిత్ సింగ్‌ను అరెస్ట్ చేశారు. మరోవైపు.. ఆ విద్యార్థిని కోసం పేపర్ లీక్ చేస్తానని ప్రొఫెసర్ చెప్పిన మాటలతో అలర్ట్ అయిన లఖ్‌నవూ యూనివర్సిటీ.. ఈ మొత్తం ఘటనపై నిజానిజాలు తేల్చేందుకు నిజనిర్ధారణ కమిటీని ఏర్పాటు చేసింది. అయితే అరెస్ట్ తర్వాత స్పందించిన పరమ్‌జిత్ సింగ్.. యూ నివర్సిటీ అంతర్గత రాజకీయాల్లో తనను ఇరికించి బలి పశువును చేశారని ఆరోపి ంచారు. గత కొన్ని రోజులుగా నీట్ పేపర్ లీకేజీ వ్యవహారం దేశం మొత్తం తీవ్ర సం చలనం రేపుతున్న వేళ.. లఖ్‌నవూ యూ నివర్సిటీ ప్రొఫెసర్‌పై ఇలాంటి పేపర్ లీక్ ఆరో దుమారం రేపుతోంది.

# మోదీ అప్పీల్‌తో అధికారుల విదేశీ పర్యటనలపై గోవా సర్కార్ నిషేధం



**పనజీ:** ప్రజలు ఆర్థిక క్రమశిక్షణ పాటించాలంటూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చేసిన విజ్ఞప్తిపై బీజేపీ సారథ్యంలోని గోవా ప్రభు త్వం తక్షణ చర్యలు చేపట్టింది. ప్రభుత్వాధికారుల విదేశీ పర్యటనలపై నిషేధం విధించింది. ఇప్పటికే ప్రభుత్వ ఆమోదం లభించిన అన్ని విదేశీ పర్యటనలను రద్దు చేస్తున్నట్టు గోవా ముఖ్యమంత్రి ప్రమోద్ సావంత్ ప్రకటించారు. ఈమేరకు ప్రభుత్వ కార్యాలయాలకు ఆదేశాలు జారీ చేశారు. తదుపరి ఆదేశాలు ఇచ్చేంత వరకూ ఈ నిషేధం అమల్లో ఉంటుందని ప్రభుత్వ ప్రకటన పేర్కొంది. పర్యాటక ప్రాంతం కావడంతో గోవాలోని పలు శాఖల అధికారులు తరచు స్టడీ టూర్స్ కోసం విదేశాలకు వెళ్తుంటారు. విదేశీ పర్యటనలకు టూరిజం శాఖ ఎక్కువ మొత్తాన్ని వెచ్చిస్తూ ఉంటుంది. సీనియర్ అధికారులు ఎక్స్‌పోలు, ట్రావెల్ మీట్స్ కోసం విదేశాలకు వెళ్తుంటారు. వ్యక్తిగత భద్రత సగానికి తగ్గింపుప్రధానమంత్రి పిలుపు మేరకు ప్రమోద్ సావంత్ తన భద్రతా కాన్వాయ్‌ను కూడా సగానికి సగం తగ్గించారు. ఎలక్ట్రానిక్ వాహనాల వినియోగానికి నిర్ణయం ఆదేశాలిచ్చారు.

# యూపీలో బుల్డోజర్ యాక్షన్... 240 లాయర్ ఛాంబర్ల కూల్చివేత షురూ



**లఖ్‌నవూ:** ఉత్తరప్రదేశ్‌లోని లఖ్‌నవూలో అక్రమ కట్టడాల కూల్చివేతకు యోగి ఆదిత్యనాథ్ సర్కార్ మరోసారి 'బుల్డోజర్ యాక్షన్'కు దిగింది. జిల్లా మెజిస్ట్రేట్ కార్యాలయం వెలుపల 240 లాయర్ ఛాంబర్ల కూల్చివేత పనులు అదివారంనాడు ప్రారంభం కావడంతో ఒకింత ఉద్రిక్తత చోటుచేసుకుంది. పాత హైకోర్టు కాంప్లెక్స్, సెషన్స్ కోర్టు, రిజిస్ట్రీ కార్యాలయం, డీఎం కార్యాలయం సమీపంలోని అక్రమ కట్టడాలను బుల్డోజర్లతో తొలగిస్తున్నారు.

ఛాంబర్ల అక్రమ నిర్మాణాలపై ప్రజాప్ర యోజనాల వ్యాజ్యం దాఖలు కావడంతో వాటి కూల్చివేతకు హైకోర్టు ఆదేశాలిచ్చింది. అక్రమ కట్టడాలను మున్సిపల్ కార్పొరేషన్ గుర్తించి వాటిపై గత మంగళవారంనాడు నోటీసులు అంటించింది. మే 16వ తేదీలోగా ఆక్రమ ణదారులు ఆ కట్టడాలను తొలగించాలని ఆదేశించింది. లాయర్ల నిరసన.. స్వల్పంగా లాఠీచార్జి స్వాస్థ్య భవన్ క్రాసింగ్ వద్ద కూల్చివేత డ్రైవ్ ప్రారంభం కావడంతో లాయర్లు నిరసనకు దిగారు. కూల్చివేతలను నిలిపివేయాలంటూ బుల్డోజర్లను అడ్డుకుని బైఠాయించారు. అఖండ రామాయణ పఠనం సాగించారు. ఆందో ళనకారులను చెదరగొట్టేందుకు పోలీసులు స్వల్పంగా లాఠీచార్జి జరిపారు. అనంతరం కూల్చి వేతల ప్రక్రియ ప్రారంభమైంది. నిరసనల్లో బ్రాహ్మణులపై పోలీసులు లాఠీలు ఝులిపించారని పలువురు లాయర్లు ఆరోపించారు .లఖ్‌నవూ సెషన్స్ కోర్టులో 27,000 మంది లాయర్లు ఉండగా, పరిమిత సంఖ్యలో మాత్రమే ఛాంబర్లు ఉన్నాయి. దీంతో రిజిస్ట్రీ కార్యాలయం మార్గంలోని ఒక డ్రైనేజీని ఆక్రమించి లాయర్లు ఛాంబర్లు నిర్మించినట్టు ఆరోపణలున్నాయి. అయితే నోటీసుల తర్వాత చాలామంది లాయర్లు తమ ఛాంబర్లను స్వచ్ఛందంగా తొలగించారు. కాగా, హైకోర్టు ఆదేశాల ప్రకారమే తాము అక్రమ కట్టడాల కూల్చివేతలు చేపట్టామని, తమకు సహకరించాల్సిందిగా లాయర్లను కోరామని, తగినంత పోలీసు బలగాలను మోహరించామని డీసీపీ (వెస్ట్) కమలేష్ దీక్షిత్ తెలిపారు.

# కాంగ్రెస్ ఆఫీస్‌లో విచిత్ర దొంగతనం.. ఐ లవ్ యూ అని రాసి వెళ్లిన దొంగలు



**ఢిల్లీ :** కాంగ్రెస్ పార్టీ ఆఫీసులో దొంగతనం జరిగింది. ఆఫీసులో ఏర్పాటు చేసిన నల్లాలకు ఉండే ట్యాప్‌లను దొంగలు ఎత్తుకెళ్లిపోయారు. అంతటితో ఆగకుండా అక్కడ ఐ లవ్ యూ అని రాసి వెళ్లారు. ఇక ఆ కాంగ్రెస్ ఆఫీసులో చోరీ జరగడం ఇది మూడోసారి కావడం గమనార్హం. పదే పదే తమ ఆఫీసులో దొంగతనం జరగడం పట్ల హస్తం పార్టీ నేతలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇంతకీ ఈ విచిత్ర దొంగతనం ఎక్కడ జరిగింది. ఆ సంగతులేంటో ఈ స్టోరీలో చూద్దాం.కొన్ని కొన్ని దొంగతనాలు చాలా వింతగా ఉంటాయి. కొండను తవ్వి ఎలుకను పట్టినట్లు.. భారీ దొంగతనానికి వచ్చి దొంగలు చిల్లర సామాన్లు ఎత్తుకుపోవడం మనం చూస్తూ ఉంటాం. ఇలాంటి దొంగతనాలు చూసినపుడు, వాటి గురించి విన్నప్పుడు అయ్యో అనడం మానేసి పొట్ట చెక్కలయ్యేలా నవ్వు వస్తుంటుంది. తాజాగా ఛత్తీస్‌గఢ్‌లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన ఓ దొంగతనం ఇప్పుడు ఇదే రకంగా మారింది. ఆఫీసులోని నల్లా ట్యాప్‌లు చోరీకి గురి కావడం ఇప్పుడు తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఛత్తీస్‌గఢ్‌లోని అంబికాపూర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆఫీసులో ఈ వింత చోరీ జరిగింది. ఆఫీసులోని బాత్రూంలలో ఏర్పాటు చేసిన 72 స్టీల్ నల్లా ట్యాప్‌లను గుర్తు తెలియని వ్యక్తులు దొంగిలించారు. అయితే ఇప్పటికే ఈ ఆఫీసులో రెండు సార్లు దొంగతనాలు జరిగాయని.. ఇప్పుడు జరగడం ముచ్చటగా మూడోసారి అని కాంగ్రెస్ పార్టీ నేతలు చెప్పారు. అయితే అంబికాపూర్ నగరంలో అత్యంత రద్దీగా ఉండే ప్రాంతమైన గాంధీ చౌక్ సమీపంలోని రాజీవ్ భవన్‌లో ఉన్న కార్యాలయంలో ఈ వరుస దొంగతనాలు జరగడంపై ఆ పార్టీ నేతలు తీవ్రంగా మండిపడుతున్నారు. ఇక ఆ నీళ్ల ట్యాప్‌లను దొంగిలించిన తర్వాత దొంగలు బయటికి వెళ్లిపోయే ముందు (ఐ లవ్ యూ అంబికాపూర్) అంటూ రాసి వెళ్లడం గమనార్హం. ఈ ఘటనపై స్పందించిన కాంగ్రెస్ నేతలు.. అంబికాపూర్‌లో శాంతి భద్రతల పరిస్థితులు ఏ విధంగా ఉన్నాయో ఈ 3 దొంగతనాలు వెల్లడిస్తున్నాయని.. అదే సమయంలో పోలీసులు, నగరంలో భద్రతా పరిస్థితులపైనా తీవ్ర విమర్శలు చేశారు. ఇక ఈ ఘటన జరిగిన తర్వాత ఆ పార్టీ ఆఫీసును పరిశీలించిన కాంగ్రెస్ నాయకుడు బాలకృష్ణ పాఠక్.. తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. డ్రగ్స్, గంజాయికి బానిసైన వ్యక్తులు లేదా సంఘ వ్యతిరేక శక్తులే ఈ చోరీలకు పాల్పడి ఉంటారని ఆయన అనుమానం వ్యక్తం చేశారు. అంబికాపూర్ నగరంలో నేరాలు రోజురోజుకూ పెరిగి పోతున్నాయని.. పోలీసులు నిర్వహిస్తున్న రాత్రి గస్తీ కేవలం పేరుకే పరిమితమైందని ఆరోపించారు. నగరంలోని రద్దీగా ఉండే ప్రాంతంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ఆఫీసుకో భద్రత లేకపోతే.. ఇక సాధారణ ప్రజల పరిస్థితి ఎలా ఉంటుందో అర్థం చేసుకోవచ్చని పేర్కొన్నారు. ఇక కాంగ్రెస్ పార్టీ నేతల ఫిర్యాదుతో ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు మొదలుపెట్టారు. వీలైనంత తొందర్లో దొంగలను పట్టుకుంటామని తెలిపారు. ఈ ఘటన ఇప్పుడు స్థానికంగా తీసింది.

# భారత్‌లో తొలిసారి పట్టుబడిన 'జీహాదీ' డ్రగ్.. యుద్ధానికి, దీనికి లింకేంటి?

**ఢిల్లీ :** అంతర్జాతీయ డ్రగ్స్ అక్రమ రవాణాపై భారత ప్రభుత్వం ఉక్కుపాదం మోపుతోంది. డ్రగ్స్ మాఫియాను అరికట్టడానికి అంతర్జాతీయ సహకారాన్ని బలోపేతం కోసం భారత్ తన వంతు ప్రయత్నాలు కొనసాగిస్తోంది. ఈ క్రమంలో ఇటీవల దేశ రాజధాని ఢిల్లీలో ఓ ప్రాంతంలో మే 11న సోదాలు నిర్వహించిన నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో భారీ ఎత్తున డ్రగ్స్ స్వాధీనం చేసుకుంది. అక్కడ ఓ వ్యక్తిని అదుపులోకి తీసుకోగా.. అతడు ఇచ్చిన సమాచారం ఆధారంగా గుజరాత్‌లోని ముంద్రా పోర్టులో దాదాపు 200 కిలోల జిహాదీ డ్రగ్ పట్టుబడింది. దేశంలో తొలిసారి భారీ ఎత్తున జీహాదీ డ్రగ్ పట్టుబడింది. నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో చేపట్టిన ఆపరేషన్‌లో భాగంగా వివాదాస్పద సింథటిక్ డ్రగ్ ' క్యాప్టగన్ 'ను స్వాధీనం చేసుకున్నట్టు కేంద్ర హోం మంత్రి అమిత్ షా శనివారం ప్రకటించారు. 'ఆపరేషన్ రేజ్‌పిల్'లో భాగంగా నిర్వహించిన సోదాల్లో దాదాపు రూ.182 కోట్ల విలువైన 'క్యాప్టగన్' ట్యాబ్లెట్లను గుర్తించినట్టు తెలిపారు. ఢిల్లీలోని నెబ్ సరాయ్ ప్రాంతంలో ఎన్సీబీ మే 11న ఈ ఆపరేషన్ నిర్వహించింది. ఢిల్లీలో 31.5 కిలోల క్యాప్టగన్ టాబ్లెట్లు దొరికాయని, వీటిని చపాతీ కటింగ్ మెషీన్‌లో రహస్యంగా దాచిపెట్టారని అన్నారు. జెడ్డా, సౌదీ అరేబియా గల్ఫ్ దేశాలకు ఈ డ్రగ్స్‌ను అక్రమంగా తరలించేందుకు ప్రయత్నించినట్లు అమిత్ షా తెలిపారు. అంతర్జాతీయ డ్రగ్స్ అక్రమ రవాణాతో సంబంధం ఉన్నట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న సిరియా పౌరుడ్ని అరెస్టు చేసినట్లు అధికారులు పేర్కొన్నారు. టూరిస్ట్ వీసాపై 2024 నవంబరు 11న భారత్‌కు వచ్చాడని, జనవరి 1, 2025తో గడువు ముగిసినా అక్రమంగా దేశంలో ఉన్నట్టు గుర్తించారు. అతడి ఇచ్చిన సమాచారం ఆధారంగా గుజరాత్‌లోని ముంద్రా పోర్ట్‌లో మే 14 సోదాలు నిర్వహించి, మూడు బ్యాగుల్లో దాచిన 196.2 కిలోల టాబ్లెట్లు స్వాధీనం చేసుకున్నారు. దీనిపై అధికారులు విచారణ చేపట్టినట్టు పేర్కొన్నారు.

అత్యంత చౌక ధరకు లభించే 'క్యాప్టగన్'ను 'జిహాదీ డ్రగ్', 'పేదవాడి కొకైన్'గా పిలుస్తారు. పశ్చిమాసియా దేశాలు, యుద్ధ ప్రాంతాల్లో ఈ డ్రగ్‌ను ఎక్కువగా వినియోగిస్తారు. సిరియా అంతర్యుద్ధం సమయంలో ఐసిస్ ఉగ్రవాదులు పెద్ద ఎత్తున దీనిని ఉపయోగించారు. ఈ డ్రగ్‌ను తీసుకుంటే ఎక్కువ గంటలు నిద్ర లేకుండా ఉండటం, అలసట, భయం



లేకపోవడం వంటి ప్రభావాలను కలిగిస్తుంది. అందుకే దీనిని 'జిహాదీ డ్రగ్' అని అంటారు. 1960 దశకంలో దృష్టిలోపం, నార్కోలెప్సీ ఉన్న రోగులకు చికిత్సలో ఈ ఔషధాన్ని ఉపయోగించేవారు. అయితే, దీనిని ఉపయోగిస్తే ఆ మత్తు అలవాటుగా మారుతుందని చాలా దేశాలు నిషేధించాయి. కానీ ఇది అసలైంది కాదు. ప్రస్తుతం బ్లాక్ మార్కెట్‌లో మాత్రమే లభిస్తోంది. ఈ డ్రగ్‌లో రహస్యంగా యాంఫెటమైన్, మెతాంఫెటమైన్ వంటి హానికారక రసాయనాలను కలుపుతున్నారు. ఈ డ్రగ్ తీసుకున్న తర్వాత కొద్దిసేపు ఉత్సాహంగా ఉన్నప్పటికీ దీర్ఘకాలికంగా తీవ్ర మానసిక సమస్యలు, హింసాత్మక ప్రవర్తన వంటి దుష్పరిణామాలను కలిగిస్తుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఈక్వెడార్ నుంచి వచ్చిన ఒక కంటైనర్‌లో దాచి ఉంచిన 349 కిలోగ్రాముల కొకైన్‌ను ముంబయిలో ఇటీవల పట్టుబడిన నేపథ్యంలో తాజా ఘటన ప్రాధాన్యతను సంతరించుకుంది. మాదక ద్రవ్యాల అక్రమ రవాణా కోసం అంతర్జాతీయ సిండికేట్లు వాణిజ్య సరుకులను, కంటైనర్ల ద్వారా జరిగే వ్యాపార మార్గాలను వినియోగించు కుంటున్నారనడానికి ఇదో ఉదాహరణ. ఈ సిండికేట్‌కు సంబంధించిన సేకరణ మూలాలు, ఆర్థిక మరియు హవాలా సంబంధాలు, లాజిస్టిక్స్ మధ్యవర్తులు, అంత ర్జాతీయ స్వీకర్తలు, మరియు విస్తృత అంతర్జాతీయ నెట్‌వర్క్‌ను గుర్తించడానికి ఎన్‌సిబి ఒక సమగ్ర దర్యాప్తును ప్రారం భిం చింది. మాదకద్రవ్యాల అక్రమ రవాణా మరి యు దుర్వినియోగం అనే ప్రపంచ సమస్యకు సామూహిక ప్రతిస్పందనను నిర్ధారించడానికి, నిఘా సమాచార మార్పిడి, మాదకద్రవ్యాల కింగ్‌పిన్‌ల అప్పగింత, మరియు మాదకద్రవ్య ఉగ్రవాదం, డ్రగ్ కార్టెల్స్‌పై సమన్వయ చర్యల ద్వారా అంతర్జాతీయ సహకారాన్ని బలోపేతం చేయడానికి భారతదేశం కట్టుబడి ఉంది.

# దారుణం.. తాగడానికి డబ్బులు ఇవ్వలేదని యువకుడి తలలో..



**లక్నో, మే 17:** ఉత్తర్‌ప్రదేశ్‌లో దారుణ సంఘటన చోటుచేసుకుంది. మద్యం కొను క్కోడానికి డబ్బులు ఇవ్వలేదన్న కోపంతో యువకుడిపై దాడి చేశారు అతడి మిత్రులు. అత్యంత పాశవికంగా యువకుడి తలలో మేకు కొట్టారు. తీవ్రంగా గాయపడ్డ యువకుడు ప్రస్తుతం ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. సంఘటనకు సంబంధించి పోలీసులు తెలిపిన వివరాల్లోకి వెళితే.. అలీగఢ్ జిల్లాలోని షాపూర్ కుతుబ్ గ్రామానికి చెందిన ఓ యువకుడికి మే 15వ తేదీన అతడి మిత్రులతో గొడవ జరిగింది. మిత్రులు మద్యం తాగడానికి డబ్బులు ఇవ్వమని యువకుడిని అడిగారు. ఇందుకు అతడు ఒప్పుకోలేదు. దీంతో వారు అతడితో గొడవ పెట్టుకున్నారు. విచక్షణా రహితంగా యువ కుడిపై దాడి చేశారు. ఈ నేపథ్యంలోనే సుత్తె సాయంతో మేకును అతడి తలలో కొట్టారు. తీవ్రంగా గాయపడ్డ యువకుడిని కుటుం బసభ్యులు ఆస్పత్రికి తరలించారు. యువకుడి పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన వైద్యం కోసం జవహార్‌లాల్ నెహ్రూ మెడికల్ కాలేజీ ఆస్పత్రికి తీసుకెళ్లమని అక్కడి డాక్టర్లు చెప్పారు. కుటుంబసభ్యులు అతడిని జవహా ర్‌లాల్ నెహ్రూ మెడికల్ కాలేజీ ఆస్పత్రికి తీ సుకెళ్లారు. ప్రస్తుతం అక్కడే చికిత్స పొందుతు న్నాడు .సమాచారం అందుకున్న పోలీసులు ఆస్పత్రికి చేరుకున్నారు. కుటుంబసభ్యులు ఇచ్చి న ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని ద ర్యాప్తు చేపట్టారు. ప్రస్తుతం ఈ సంఘటనకు సంబంధించిన వీడియో ఒకటి సోషల్ మీడి యాలో వైరల్‌గా మారింది. ఆ వీడియోలో యువకుడు తలలో మేకుతో ఉన్న దృశ్యాలు ఉన్నాయి.

# కేరళం క్యాబినెట్ కూర్పు ఇదే.. సీఎం పదవి సహా కాంగ్రెస్‌కు 12 మంత్రి పదవులు



**తిరువనంతపురం:** కేరళలో కొత్త ప్రభుత్వం కొలువుతీరనుంది. కాంగ్రెస్ సారథ్యంలోని యునైటెడ్ డెమోక్రటిక్ ఫ్రంట్ ఈనెల 18వ తేదీ సోమవారంనాడు ప్రమాణస్వీకారానికి సిద్ధమవుతోంది. క్యాబినెట్ కూర్పు కోసం చర్చలు తుదిదశకు చేరుకున్నాయి. మంత్రి పదవులకు సంబంధించి భాగస్వామ్య పక్షాలు విస్తృత చర్చల అనంతరం ఒక అవగాహనకు వచ్చినట్టు యూడీఎఫ్ వర్గాలు ఆదివారంనాడు తెలిపాయి. కేరళం కొత్త ప్రభుత్వంలో ముఖ్యమంత్రి పదవితో సహా కాంగ్రెస్‌కు 12 క్యాబినెట్ బెర్త్‌లు లభించనున్నాయి. యూడీఎఫ్ కీలక భాగస్వామి అయిన ఇండియన్ యూనియన్ ముస్లిం లీగ్ (ఐయూఎంఎల్)కు 5 మంత్రి పదవులు ఇవ్వనున్నట్టు తెలుస్తోంది. రివల్యూషనరీ సోషలిస్ట్ పార్టీ (ఆర్ఎస్‌పీ), కేరళ కాంగ్రెస్ (జోసెఫ్), కేరళ కాంగ్రెస్ (జాకోబ్), సీపీఎంలకు ఒక్కొక్క మంత్రి పదవి దక్కనున్నట్టు చెబుతున్నారు. అయితే అధికారికంగా మంత్రుల జాబితాను ప్రకటించాల్సి ఉంది. ఇటీవల జరిగిన కేరళం అసెంబ్లీ ఎన్నికల్లో 140 స్థానాలకు గాను యూడీఎఫ్ 102 సీట్లు గెలుచుకుని ఎల్డీఎఫ్ పదేళ్ల పాలనకు ఉద్వాసన పలికింది. ఎల్‌డీఎఫ్ కేవలం 35 సీట్లకు పరిమితమైంది. బీజేపీ 3 సీట్లలో విజయం సాధించింది.

# రాజధాని ఎక్స్‌ప్రెస్‌లో మంటలు.. రెండు కోచ్‌లు దగ్ధం

**తిరువనంతపురం :** నుంచి హజరత్ నిజాముద్దీన్ (ఢిల్లీ) వెళ్తున్న రాజధాని ఎక్స్‌ప్రెస్‌లో మంటలు చెలరేగాయి. ఆదివారం తెల్లవారుజామున 5 గంటల సమయంలో రాజస్థాన్‌లోని కోటా దగ్గర షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటలు చెలరేగాయి. అధికారులు అప్రమత్తం కావ డంతో పెద్ద ప్రమాదం తప్పింది.. రైలు నుంచి ఆ బోగీలను వేరు చేశారు. బోగీల నుంచి ప్రయాణికుల్ని ముందుగానే కిందకు దించ డంతో పెద్ద ప్రమాదం తప్పింది.

మధ్యప్రదేశ్‌లో రైలు ప్రమాదం జరిగింది.. రాజధాని ఎక్స్‌ప్రెస్‌లో మంటలు కలకలం రేపాయి. త్రివేండ్రం నుంచి హజరత్ నిజాముద్దీన్ రాజధాని ఎక్స్‌ప్రెస్‌లో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. ఇవాళ తెల్లవారుజామున కోటా రైల్వే డివిజన్ పరిధిలోని రత్లాం స్టేషన్ నుంచి రైలు బయల్దేరగా.. ఆలోట్- విక్రమ్‌గఢ్ రైల్వే స్టేషన్ల మధ్యలో ఏసీ కోచ్ నుంచి భారీగా మంటలు ఎగిసిపడ్డాయి. రైలు కోచ్‌లో నుంచి మంటలు రావడాన్ని గార్డ్ గమనించి వెంటనే లోకో పైలట్‌ను అలర్ట్ చేశారు. వెంటనే రైలును అక్కడే నిలిపి వేయగా.. రైల్వే పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్నారు. బోగీల్లోని ప్రయాణికుల్ని అప్రమత్తం చేసి కిందకు దించడంతో పెద్ద ప్రమాదం తప్పింది. అంతకముందు బోగీల్లో నుంచి ఒక్కసారిగా దట్టమైన పొగలు, మంటలు అంటుకోవడంతో ప్రయాణికులు భయంతో కేకలు వేశారు. రైల్వే అధికారులు వెంటనే రాజధాని ఎక్స్‌ప్రెస్ రైలు నుంచి మంటలు అంటుకున్న బోగీలను వేరు చేశారు. ఆ తర్వాత ఫైర్ సిబ్బంది అక్కడికి చేరుకుని మంటల్ని అదుపు చేశారు. ఇప్పటి వరకు ఎలాంటి ప్రాణనష్టం జరిగలేదని చెబుతున్నారు. రాజధాని ఎక్స్‌ప్రెస్‌లో మంటలు చెలరేగిన ఘటన కారణంగా.. ఈ మార్గంలో వెళ్లే పలు రైళ్ల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. ఏసీ బోగీలో షార్ట్ సర్క్యూట్ కారణంగా ప్రమాదం జరిగినట్లు అనుమానిస్తున్నారు.. రైల్వే శాఖ ఈ ఘటనపై ఉన్నతస్థాయి దర్యాప్తునకు ఆదేశించింది. రైల్వే సిబ్బంది సకాలంలో స్పందించడంతో ప్రయాణికులు సురక్షితంగా బయటపడ్డారు.. పెద్ద ప్రమాదం తప్పింది. ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. రైలులో ఆన్‌బోర్డ్ గార్డు మంటలు చెలరేగుతున్న విషయాన్ని గమనించిన వెంటనే సమయస్ఫూర్తితో వ్యవహరించడంతో ప్రమాదం తప్పింది. ఆయన కొద్దిసేపు కూడా ఆలస్యం చేయకుండా మంటలంటుకున్న విషయాన్ని లోకోపైలట్‌తో పాటుగా రైల్వే అధికారులకు సమాచారం ఇచ్చారు. రైల్వే గార్డు అత్యవసరంగా రైలును నిలిపివేయడంతో పెద్ద ప్రమాదం తప్పింది. రైలు ఆగిన వెంటనే రైల్వే సిబ్బంది వేగంగా స్పందించి, మంటలు చెలరేగిన కోచ్‌ను రలు నుంచి వేరు చేశారు. దీంతో ప్రయాణికులంతా సురక్షితంగా బయటపడ్డారని చెబుతున్నారు.



## తెలంగాణ రాష్ట్రంలోకి ఆలస్యంగా నైరుతి రుతుపవనాలు..!



హైదరాబాద్, మే 17: ఈసారి తెలంగాణ నైరుతి రుతుపవనాలు ఆలస్యంగా ప్రవేశిస్తాయని భారత వాతావరణ కేంద్రం తెలిపింది. జూన్ మొదటి వారంలో రాష్ట్రంలోకి రుతుపవనాలు వచ్చే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం అంచనా వేసింది. గత ఏడాదితో పోలిస్తే రుతపవనాల రాక 4 నుంచి 5 రోజులు ఆలస్యం కానుంది. ఈ నెల 26న కేరళ తాకనున్న రుతుపవనాలు, ఆ తర్వాత సాధారణంగా 4 నుంచి 7 రోజుల్లో తెలంగాణలోకి ప్రవేశిస్తాయని అధికారులు చెబుతున్నారు. ప్రస్తుతం నైరుతి రుతుపవనాలు అండమాన్ నికోబార్ దీవులు బంగాళాఖాతం అరేబియా సముద్రంలోని కొన్ని ప్రాంతాల్లో విస్తరించాయి. ఇవి మరింత ముందుకు సాగేందుకు పరిస్థితులు అనుకూలంగా ఉన్నా యని వాతావరణ శాఖ తెలిపింది. తెలంగాణ సమాచారంఇదిలావుంటే రాష్ట్రంలో ఎండల తీవ్రత కొనసాగుతోంది. చాలా ప్రాంతాల్లో సాధారణం కంటే 2 నుంచి 4 డిగ్రీల అధిక ఉష్ణోగ్రతలు నమో దవు తున్నాయి. శనివారం అదిలాబాద్‌లో అత్య ధికంగా 44.8 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత రికార్డయింది. ఉత్తర తెలం గాణ జిల్లాల్లో వడగాల్పులు వీచే అవకాశం ఉందని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. మరోవైపు నైరుతి బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం ప్రభావంతో ఆదివారం జోగలాంబ గద్వాల్, మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్, రంగారెడ్డి, వనపర్తి జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించింది.

## హైకోర్టు జడ్జి జస్టిస్ మాధవీదేవిపై అనుచిత ఆరోపణలు.. చార్మినార్ పోలీసులకు ఫిర్యాదు

హైదరాబాద్, మే 17: బండి సాయి భగీరథ్‌పై నమోదైన పోక్సో కేసులో ముందస్తు బెయిల్ పిటిషన్ విచారణ నేపథ్యంలో న్యాయమూర్తి జస్టిస్ టీ.మా ధవీదేవిపై సోషల్‌మీడియాలో జరుగుతున్న దుష్ప్రచారంపై హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. తన కొడుకును కాపాడుకునేందుకు ఆమెను కేంద్ర మంత్రి బండి సంజయ్ ప్రలోభ పెడుతున్నారనే ఆరోపణలను కొట్టిపారేసింది. ఆ వార్తలు పూర్తిగా కల్పితమని.. అసత్య ప్రచారమని మండిపడింది. దీనిపై హైకోర్టు రిజిస్ట్రార్ బి.ఎస్. చిరంజీవి చార్మినార్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. బండి భగీరథ్‌కు ముందస్తు బెయిల్ మంజూరు చేస్తే జడ్జి మాధవి భర్తకు బార్ కౌన్సిల్ చైర్మన్ పోస్టు ఇస్తారని సోషల్‌మీడియాతో పాటు మెయిన్‌స్ట్రీమ్ మీడియాలో విస్తృతంగా ప్రచారం జరిగిందని ఫిర్యాదు లేఖలో ఆయన పేర్కొన్నారు. దీనివల్ల న్యాయవ్యవస్థపై ప్రజ లకు అపనమ్మకం ఏర్పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మేరకు పలు సోషల్ మీడియా పోస్టులను ఆధారంగా చూపిస్తూ ఆయన లేఖ ద్వారా ఫిర్యాదు చేశారు. ఈ వ్యవ హారంపై ఐటీ యాక్ట్, బీఎన్ఎస్‌లోని సంబంధిత సెక్షన్ల కింద కేసు నమోదు చేసి విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకో వాలని కోరారు. మే 15వ తేదీన హైకోర్టు రిజిస్ట్రార్ రాసిన లేఖ ఇప్పుడు రాజకీయ, న్యాయ వర్గాల్లో సంచలనంగా మారింది.ఇక.. బండి భగీరథ్ ముందస్తు బెయిల్ పిటిషన్ సందర్భంగా



కూడా ఈ దుష్ప్రచారంపై జస్టిస్ మాధవీదేవి విచారం వ్యక్తం చేశారు. కేసు విచారణను తాను కొనసాగించడంపై ఎవరికైనా చిన్నపాటి అభ్యంతరం ఉన్నా వెంటనే చెప్పాలని, విచారణ నుంచి తప్పుకో వడానికి వెనుకాడబోనని స్పష్టం చేశా రు.విచారణ ప్రారంభానికి ముందే న్యాయ మూర్తి.. ఈ కేసులో వాదనలు వినిపించడానికి వచ్చిన న్యాయవాదులను ఉద్దేశించి కీలక వ్యాఖ్యలు చేశారు.బాధితురాలి తరఫు సీనియర్ న్యాయవాది పప్పు నాగేశ్వరరావు, పిటిషనర్ తర ఫు న్యాయవాది, పబ్లిక్ ప్రాసిక్యూటర్ కూడా తమకు ఎలాంటి అభ్యంతరం లేదని తెలిపారు. 'మీలో ఎంతమంది సోషల్ మీడియాలో ఉన్నారు? అకడ జరుగుతున్న స్మియర్ క్యాంపెయిన్ (దుష్ప్రచారాన్ని) గమనించారా?అని జస్టిస్ మాధవీదేవి ప్రశ్నించారు. తనపై ఉద్దేశపూర్వకంగా ఆరోపణలు చేస్తూ, తప్పుడు ఉద్దేశాలను ఆపాదిస్తూ ప్రచారం జరగడం బా ధాకరమని వాపోయారు. 'కొందరు నన్ను ప్రభావితం చేస్తున్నారంటూ తప్పు డు ప్రచారం చేస్తు న్నారు. నాకు వ్యక్తంచేశారు.

## అటవీ సంపదను దోచుకుంటున్నారు.. ఆదివాసీలను వదిలేశారు: ప్రొఫెసర్ హరగోపాల్..

హనుమకొండ: భారతదేశ స్వాతంత్ర్యానికి ముందు నుంచే ఆదివాసీలు తమ హక్కుల కోసం పోరాటాలు చేస్తున్నారని పౌర హక్కుల ఉద్యమ నేత, ప్రొఫెసర్ హరగోపాల్ అన్నారు. ఆదివాసీల చరిత్ర అంతా పోరాటమయం అని చెప్పారు. అడవులను కాపాడేందుకు వారు ఇప్పటికీ పోరాటాలు చేస్తూనే ఉన్నారని ఆయన పేర్కొన్నారు.హనుమకొండలో ఆదివాసీ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో ఐక్యత సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రొఫెసర్ హరగోపాల్, తెలంగాణ ఉద్యమకారుల ఐక్య వేదిక కన్వీనర్ ప్రొఫెసర్ వెంకట నారాయణ, ఆదివాసీ హక్కుల రాష్ట్ర అధ్యక్షుడు ఉపేందర్, ఆదివాసీ సంఘాల నేతలు, కార్యకర్తలు హాజరయ్యారు. ఈ సందర్భంగా హరగోపాల్ మాట్లాడుతూ.. ఆదివాసీల పట్ల పాలకులు వివక్ష చూపుతున్నారని అన్నారు. అభివృద్ధి కంటే అణచివేతనే కొనసాగిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వారికి హామీలు ఇచ్చారే కానీ, పాలకులు ఏనాడూ వాటిని అమలు చేయలేదని ఆరోపించారు. అటవీ సంపదను దోచుకుపోతున్న వారే తప్ప, ఆదివాసీలకు భరోసా ఇచ్చే వారు లేకుండా పోతున్నారని చెప్పారు.ఖనిజ సంపదను తరలించుకుపోతున్నారే కానీ, అడవి బిడ్డల అభ్యున్నతిని విస్మరిస్తున్నారని హరగోపాల్ మండిపడ్డారు. పెట్టుబడిదారులకు పాలకులు కొమ్ముకాస్తున్నారని, ఆదివాసీలను అణచివేతకు గురిచేస్తున్నారని ఆగ్రహించారు. ఆదివా సీలందరూ ఎలాంటి స్వార్థం లేని వారని, అందుకే అడవులు అంతరించిపోకుండా



కాపాడుతున్నారని ఆయన పేర్కొన్నారు. సమస్యల పరిష్కారానికి ఆదివాసీలు అందరూ సంఘటితమై పాలకులను నిలదీయాలని ప్రొఫెసర్ హరగోపాల్ పిలుపునిచ్చారు.

## జడ్చర్లలో యువతి గొంతు కోసిన ప్రేమోన్మాది మృతి



మహబూబ్‌నగర్ జిల్లా: జడ్చర్ల పట్టణంలోని నిమ్మబావిగడ్డ ప్రాంతంలో యువతి గొంతు కోసి దారుణంగా హత్యచేసిన ప్రేమోన్మాది మృతిచెందాడు. స్థానికుల దాడిలో తీవ్రంగా గాయపడిన యువకుడు మహబూబ్‌నగర్ ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ఆదివారం తెల్లవారుజామున ప్రాణాలు విడిచాడు.స్థానికులు, పోలీసుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. పట్టణంలోని నిమ్మబావిగడ్డ ప్రాంతంలో నివాసముంటున్న వైష్ణవి (24) అనే యువతి జడ్చర్ల మండలం పోలేపల్లి సెజ్‌లోని ఎస్వీకేఎం పాఠశాలలో ఏడాదికాలంగా రిసెప్షనిస్ట్‌గా పనిచేస్తున్నది. రోజువారీగా శనివారం సాయంత్రం పాఠశాల డ్యూటీ ముగించుకొని ఇంటికి బయలుదేరింది. ఈ క్రమంలో గత కొంతకాలంగా ప్రేమ పేరుతో వేధిస్తున్న యువకుడు అప్పటికే వైష్ణవి ఇంటికి సమీపంలో కాపుకాసి ఒంటరిగా వెళ్తున్న వైష్ణవిని అడ్డగించి కత్తితో గొంతు కోశాడు. గొంతు, కడుపు భాగాల్లో విచక్షణా రహితంగా పొడవడంతో తీవ్ర రక్తస్రావమై వైష్ణవి అక్కడికక్కడే మృతి చెందింది. వెంటనే స్థానికులు గుర్తించి యువకుడిని పట్టుకొని దేహశుద్ధి చేశారు. స్థానికుల దాడిలో సదరు యువకుడు తీవ్రంగా గాయపడ్డాడు. సమాచారం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని యువకుడిని చికిత్స నిమిత్తం మహబూబ్ నగర్ ప్రభుత్వ దవాఖానకు తరలించారు.

## మొయినాబాద్ జంట హత్యల కేసు.. అప్పు తీర్చమని అడిగినందుకు..

మొయినాబాద్, మే 17: రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ పరిధిలో కలకలం రేపిన జంట హత్యల కేసులో షాకింగ్ నిజాలు వెలుగులోకి వచ్చాయి. కేవలం అప్పుగా తీసుకున్న డబ్బును తిరిగి చెల్లించమని ఒత్తిడి చేసినందుకు ఇద్దరు మహిళలను అత్యంత కిరాతకంగా అంతమొందించినట్లు పోలీసులు నిర్ధారించారు. నమ్మించి ప్రాణాలు తీసిన ఈ ఘోర ఉదంతం స్థానికంగా తీవ్ర సంచలనం సృష్టిస్తోంది. పోలీసుల కథనం మేరకు.. ప్రధాన నిందితురాలైన కరీమాబేగం బాధితుల వద్ద పెద్ద మొత్తంలో అప్పు తీసకుంది. గత కొంతకాలంగా ఆ డబ్బును తిరిగి ఇవ్వాలని బాధితులు ఆమెపై ఒత్తిడి తెస్తున్నారు. దీంతో ఎలాగైనా వారిని అంతం చేయాలనుకుంది. అందుకోసం కరీమాబేగం పక్కా స్కెచ్ వేసింది. బాకీ ఉన్న డబ్బులు మొత్తం ఒకేసారి చెల్లిస్తానని నమ్మబలికి, బాధితులిద్దరినీ మొయినాబాద్‌లోని ఒక ఫామ్‌హౌస్‌కు రప్పించింది.డబ్బులు చెల్లిస్తామని నమ్మబలికిన కరీమా బేగం.. బాధితులిద్దరినీ మొయినాబాద్‌లోని ఒక ఫామ్‌హౌస్‌కు పిలిపించింది. ఈ ఘాతుకానికి పాల్పడేందుకు కరీమాబేగం తన ఇద్దరు ప్రియులైన రెహమాన్, నయీమ్‌లను రంగంలోకి దించింది. ఫామ్‌హౌస్‌కు చేరుకున్న ఇద్దరు మహిళలపై నిందితులు ముగ్గురూ కలిసి ఒక్కసారిగా దాడి చేసి దారుణంగా హత్య చేశారు. ఎవరికీ అనుమానం రాకుండా మృతదేహాలను అక్కడే దాచిపెట్టి పరారయ్యారు. బాధితుల అదృశ్యంపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించిన పోలీసులకు కరీమా బేగం కదలికలపై అనుమానం వచ్చింది. ఈ క్రమంలోనే కరీమాబేగంతో విచారించారు.




## రూ.2.5లక్షలిస్తే కిడ్నీలు.. లక్షన్నర వసూలు.. నిమ్స్ దవాఖాన వార్డ్ బాయ్ మోసం


హైదరాబాద్, మే 17: నిమ్స్ దవాఖానలో కిడ్నీ బ్రోకర్ అవతా రమెత్తిన ఓ వార్డు బాయ్ ఉదంతం వెలు గుచూసింది. కిడ్నీలు ఇప్పిస్తానంటూ ఇద్దరు డయాలిసిస్ రోగులకు ఆశచూపగా, వారిలో ఒకరు రూ. 1.50 లక్షల నగదు ఇచ్చారు. ఎన్నిరోజులు గడిచినా దాట వేస్తుండటంతో బాధితుడు దవాఖాన ఉన్నతాధికారులను ఆశ్రయించడంతో గుట్టు రట్టయ్యింది.వరంగల్ జిల్లాకు చెందిన మహ్మద్ సాబీర్ (43)కు రెండు మూత్రపిండాలు చెడిపోవ డంతో 2023 నుంచి డయాలసిస్ చేయిం చుకు ంటున్నాడు. అదే ఏడాది నవంబర్‌లో వీరస్వామి అనే వ్యక్తి ద్వారా వార్డుబాయ్ నాగరాజు పరిచయమయ్యాడు. తాను నిమ్స్ రేడి యాలజీ విభాగంలో ఉద్యోగినని, నెలరోజుల్లో కిడ్నీ ట్రాన్స్‌ప్లాంట్‌కు ఏర్పాటు చేయిస్తానని నమ్మబలికాడు. మూత్రపిండాల మార్పిడి శస్త్రచికిత్స కోసం రూ. 2.50 లక్షలు ఖర్చవుతుందని నమ్మించడంతో బాధితుడు వివిధ రూపాల్లో రూ. 1.50 లక్షలు చెల్లించాడు. ఈ విషయాన్ని అతని సోదరుడు అమ్జద్ దృష్టికి తీసుకురాగా, మూత్రపిండాల మార్పిడి శస్త్రచికిత్సలు జీవన్‌దాన్ ద్వారానే సాధ్యమవుతుందని, ఎలాంటి రుసుము వసూలు చేయరని చెప్పడంతో ఈ విషయాన్ని వైద్యుడి దృష్టికి తీసుకెళ్లి నిర్ధారించుకోవడంతో నాగరాజు చేసిన మోసాన్ని గ్రహించాడు. తక్షణమే యాజమాన్యానికి జరిగిన మోసాన్ని లేఖ రూపంలో వివరించాడు. దీంతో యాజమాన్యం ఉన్నతస్థాయి విచారణకు ఆదేశించడంతోపాటు పంజాగుట్ట పోలీసులకు



ఫిర్యాదు చేసింది. నిందితుడు నాగరాజును అదుపులోకి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు తెలిసింది.మూడేండ్లుగా దందా? వార్డు బాయ్ నాగరాజు కేవలం సాబీర్‌నే కాకుండా మరోవ్యక్తితో సైతం కిడ్నీ విషయమై బేరసారాలాడినట్టు తెలిసింది. అందుకు సంబంధించిన వీడియో ఒకటి బయటకొచ్చింది. అందులో 'మీ ఇద్దరికీ కిడ్నీలు ఇప్పించే బాధ్యత నాదే.. నా పేరు నాగరాజు రేడియాలజీ విభాగం ఉద్యోగిని' అని చెబుతున్న వీడియోను బాధిత కుటుంబ సభ్యుల్లో ఒకరు సెల్‌ఫోన్‌లో చిత్రీకరించి అతని మోసాన్ని బట్టబయలు చేశారు. కిడ్నీల బేరసారాల ఘటనలో పెద్దల హస్తం కూడా ఉన్నట్టు ఆరోపణలు వినిపిస్తున్నాయి. గత మూడేండ్లుగా ఈ వ్యవహారం నడుస్తున్నా ఇప్పటివరకు పై అధికారుల దృష్టికి వెళ్లకపోవడంపై అనుమానాలు వ్యక్తమవు తున్నాయి. కిడ్నీలు ఇప్పిస్తామంటే ఎవరినీ నమ్మవద్దని, ఏ ఒక్కరికీ డబ్బులు ఇచ్చి మోస పోవద్దని నిమ్స్ నెఫ్రాలజీ ప్రొఫెసర్ డాక్టర్ శ్రీభూషణ్ రాజు సూచించారు. డయాలసిస్ చేసుకుంటున్న రోగులకు జీవన్‌దాన్ ద్వారా మాత్రమే ట్రాన్స్‌ప్లాంటేషన్‌కు పేర్కొన్నారు.

## మళ్లీ తెరపైకి 'ఐబొమ్మ'.. ఫిలించాంబర్ ఫిర్యాదుతో కలకలం


హైదరాబాద్, మే 17 : తెలుగు సినీ పరిశ్రమను మరోసారి కలవరపెడుతూ 'ఐ బొమ్మ' వ్యవహారం మళ్లీ తెరపైకి వచ్చింది. పైరసీ వెబ్‌సైట్ల ద్వారా కొత్త సినిమాలను అక్రమంగా విడుదల చేస్తున్నారంటూ ఫిలిం ఛాంబర్ ఈరోజు (ఆదివారం) సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. ముఖ్యంగా 'ఐ బొమ్మ', 'బప్పం టీవీ' పేర్లతో నడుస్తున్న వెబ్‌సైట్లు తాజాగా విడుదలైన పలు సినిమాలను ఆన్‌లైన్‌లో లీక్ చేస్తున్నట్లు ఆరోపణలు వచ్చాయి. ఈ నేపథ్యంలో ఫిలిం ఛాంబర్ అధికారికంగా ఫిర్యాదు చేయగా, సైబర్ క్రైమ్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. సినిమా పరిశ్రమకు భారీ నష్టం కలిగించేలా పైరసీ కార్యకలాపాలు కొనసాగుతున్నాయని సినీవర్గాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి.నాకు ఎలాంటి సంబంధం




లేదు: రవిఇదిలా ఉంటే, గతంలో 'ఐ బొమ్మ' పేరుతో సంబంధం ఉన్నట్లు ప్రచారం జరిగిన ఇమంది రవి అనే వ్యక్తి స్పందించారు. ప్రస్తుతం కొత్తగా వచ్చిన 'ఐ బొమ్మ' వెబ్‌సైట్‌తో తనకు ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. తన పేరును, 'ఐ బొమ్మ' బ్రాండ్‌ను దుర్వినియోగం చేస్తూ కొందరు నేరగాళ్లు కొత్త వెబ్‌సైట్‌ను సృష్టించారని ఆరోపించారు.ఇటీవల విడుదలైన పలు తెలుగు సినిమాలు ఆన్‌లైన్‌లో లీక్ కావడంతో నిర్మాతలు, దర్శకులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. భారీ బడ్జెట్‌తో తెరకెక్కిన సినిమాలు థియేటర్లలో విడుదలైన కొద్ది గంటల్లోనే పైరసీ వెబ్‌సైట్లలో కనిపించడం వల్ల కలెక్షన్లపై ప్రభావం పడుతోందని సినీ పరిశ్రమ చెబుతోంది.పోలీసుల చర్యలు..సైబర్ క్రైమ్ పోలీసులు ప్రస్తుతం 'ఐ బొమ్మ' , 'బప్పం టీవీ' వెబ్‌సైట్ల నిర్వాహకులను గుర్తించే పనిలో ఉన్నారు. ఈ సర్వర్లు ఎక్కడ నుంచి ఆపరేట్ అవుతున్నాయి?, వెబ్‌సైట్ల వెనుక ఉన్న వ్యక్తులు ఎవరు? అనే అంశాలపై సమగ్ర దర్యాప్తు చేస్తున్నారు. సినీ పరిశ్రమ ప్రతినిధులు పైరసీని అరికట్టేందుకు కఠిన చట్టాలు అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు. మరోవైపు ప్రేక్షకులు కూడా థియేటర్లలో లేదా అధికారిక ఓటీటీ వేదికల్లోనే చేస్తున్నాయి.

## నల్లగొండలో ఘోరం.. కళ్లలో కారం చల్లి తల్లీకూతురి దారుణ హత్య

ఇబ్రహీంపేట, మే 17: నల్లగొండ జిల్లాలో అత్యంత దారుణమైన ఘటన వెలుగుచూసింది. అనుముల మండలం ఇబ్రహీంపేట గ్రామంలో గుర్తుతెలియని దుండగులు నడిరోడ్డుపై ఘోరానికి ఒడిగట్టారు. తల్లీకూతురిని అత్యంత కిరాతకంగా హతమార్చడం స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. మృతులను రుద్రాక్ష సుమలత, ఆమె కుమార్తె లావణ్యగా పోలీసులు గుర్తిం చారు. పక్కా పథకం ప్రకారం దాడి చేసిన హంతకులు.. కళ్లలో కారం చల్లి హత్య చేసినట్లు తెలిసింది.ఈ జంట హత్యల వెనుక భూతగాదాలే ప్రధాన కారణమై ఉండవచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు. కొంతకాలంగా మృతుల కుటుంబానికి, మరికొందరికి మధ్య భూవివాదాలు నడుస్తున్నట్లు సమాచారం. పాత కక్షలను మనసులో పెట్టుకుని, ఒంటరిగా



దొరికిన సమయంలో దుండగులు ఈ ఘాతుకానికి పాల్పడినట్లు తెలుస్తోంది. స్థాని కుల నుంచి సమాచారం అందుకున్న పోలీ స ులు వెంటనే ఘటనా స్థలానికి చేరు కున న్నా రు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం తర లిం చారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## 'సర్'కు మతం రంగు పులుముతారా? -ఉద్యోగులపై ఒక వర్గాన్ని రెచ్చగొడతారా?

### హైదరాబాద్‌లో రోహింగ్యాల ఓట్లు తొలగించొద్దా?: కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

హైదరాబాద్, మే 17

"ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్ ) చేపట్టేది రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులే.. వారిపైనా సీఎంకు నమ్మకం లేదు. వారికీ మతం రంగు పులిమే ప్రయత్నం చేస్తున్నారు. ముఖ్యమంత్రి హోదాలో ఉండి.. ఒక వర్గాన్ని రెచ్చగొడుతున్నారు. ఇటీవల ఓ ముస్లిం సమ్మేళనంలో పాల్గొన్న సీఎం... ముస్లింల ఓట్లు తొలగించడానికి కేంద్రం ప్రయత్నిస్తోందని ఆరోపించడం సిగ్గుచేటు. సొంత ప్రభుత్వ అధికారులనే ఆయన అవమానించారు.. కించపరిచారు" అని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి పిలుపునిచ్చారు. హైదరాబాద్‌లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఆదివారం కిషన్‌రెడ్డి మీడియాతో మాట్లాడారు. తెలిసో తెలియకో కొంత మందికి రెండు, మూడు చోట్ల ఓట్లున్నాయని, వాటిని తొలగించడమే సర్ ఉద్దేశమని వివరించారు. సర్ ప్రక్రియ అమలులో ఎక్కడ కుట్ర జరిగిందో రేవంత్, కేటీఆర్ వెల్లడించాలని డిమాండ్ చేశారు. హైదరాబాద్‌లో అక్రమంగా ఉంటున్న ప్రతీ రోహింగ్యా ఓటును వెతికి తొలగించాల్సిందేనని తేల్చిచెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం రుణమాఫీని సక్రమంగా అమలు చేయకపోవడంతో కొందరు



రైతులను బ్యాంకులు డీఫాల్టర్లుగా చూపుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ధాన్యం ఎందుకు కొనడం లేదంటే.. ఏ మంత్రీ సమాధానం చెప్పడం లేదన్నారు. కాగా, పెట్రోల్ ధరలు పెంచడం అప్రజాస్వామికం అంటున్న సీఎం రేవంత్.. వ్యాట్ తగ్గించి ప్రజలకు ఎందుకు ఉపశమనం కలిగించడం లేదని నిలదీశారు. కాగా, బండి భగీరథ్ ఇప్పటికే పోలీసులకు సరెండర్ అయ్యారని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ కేసును రాష్ట్ర పోలీసులే దర్యాప్తు చేస్తున్నారని, ఇందులో కేంద్రానికి ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక







# ధోనీ వచ్చేస్తున్నాడు.. సన్‌రైజర్స్ మ్యాచ్‌తో ఎంట్రీ?

ఈ సీజన్‌లో తొలిసారి బరిలోకి దిగనున్న ఎంఎస్ ధోనీ! సన్‌రైజర్స్‌తో మ్యాచ్‌లో ధోనీ ఆడే అవకాశం ఉందన్న అశ్విన్‌గాయం కారణంగా ఈ సీజన్‌లో ఇప్పటివరకు 12 మ్యాచ్‌లకు దూరమైన ధోనీ ఎంఎస్ పునరాగమనంపై చెన్నై మేనేజ్‌మెంట్‌ను తప్పుబట్టలేమన్న అశ్విన్‌ప్లేఆఫ్స్ రేసులో నిలవాలంటే చెన్నైకి ఈ మ్యాచ్ గెలవడం అత్యంత కీలకం ఐపీఎల్ 2026 సీజన్‌లో చెన్నై సూపర్ కింగ్స్ (జూఖ) అభిమానులు ఎంతో ఆత్రుతగా ఎదురుచూస్తున్న క్షణం రానే వస్తోందా? గాయం కారణంగా ఈ సీజన్‌లో ఇప్పటివరకు ఒక్క మ్యాచ్ కూడా ఆడని దిగ్గజ ఆటగాడు ఎంఎస్ ధోనీ ఎట్టకేలకు తన పునరాగమనానికి సిద్ధమవుతున్నాడా?.. ఈ ప్రశ్నలకు అవుననే సంకేతాలు ఇచ్చాడు టీమిండియా వెటరన్ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్. సోమవారం సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో జరగనున్న అత్యంత కీలకమైన మ్యాచ్‌లో ధోనీ బరిలోకి దిగే అవకాశాలున్నాయని అశ్విన్ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు క్రీడా వర్గాల్లో తీవ్ర ఉత్కంఠను రేపుతున్నాయి. ఈ సీజన్ ప్రారంభానికి ముందు ప్రీ-సీజన్ ట్రైనింగ్‌లో పిక్క గాయంతో బాధపడిన 44 ఏళ్ల ధోనీ ఇప్పటివరకు జరిగిన 12 మ్యాచ్‌లకు పూర్తిగా దూరమయ్యాడు. ఇటీవలే లక్నో సూపర్ జెయింట్స్‌తో జరిగిన మ్యాచ్‌కు ధోనీ వస్తాడని భావించినా, చివరి నిమిషంలో ఆయన చెన్నైలోనే ఉండిపోయాడు. ఆ మ్యాచ్‌లో చెన్నై 7 వికెట్ల తేడాతో ఓటమి పాలవడంతో అభిమానులు తీవ్ర నిరాశకు గురయ్యారు. అయితే, తాజాగా తన యూట్యూబ్ ఛానెల్‌లో మాట్లాడిన అశ్విన్.. ధోనీ పునరాగమనంపై ఆశలు రేకెత్తించాడు. "ఇప్పటికీ నాణ్యమైన పేస్ హిట్టర్ గురించి మాట్లాడితే అది ధోనీనే. సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో జరిగే మ్యాచ్‌లో అతడు ఆడేందుకు మంచి అవకాశం ఉందని నాకనిపిస్తోంది. ఏం జరుగుతుందో చూద్దాం" అని అశ్విన్ పేర్కొన్నాడు. గడిచిన రెండు, మూడు మ్యాచ్‌ల నుంచే ధోనీ ఆడేందుకు సిద్ధంగా ఉన్నాడని తాను విన్నట్లు కూడా ఆయన తెలిపాడు. ధోనీ గైర్హాజరీలో జట్టు మేనేజ్‌మెంట్‌పై వస్తున్న విమర్శలను అశ్విన్ తోసిపుచ్చాడు. "గాయాల విషయంలో కెప్టెన్ లేదా కోచ్‌ను నిందించలేం. ఇది పూర్తిగా ఫిజియోథెరపీ, స్పోర్ట్స్ సైన్స్‌కు సంబంధించిన విషయం" అని ఆయన వివరించారు. ధోనీ లేని లోటు చెన్నై బ్యాటింగ్‌లో స్పష్టంగా కనిపిస్తోంది. అతడి స్థానంలో వికెట్ కీపర్‌గా సంజూ శాంసన్ వ్యవహరిస్తున్నప్పటికీ, డెత్ ఓవర్లలో ఫినిషర్‌గా ధోనీ అనుభవం జట్టుకు ఎంతో అవసరం. లక్నోతో ఓటమితో చెన్నై జట్టు పాయింట్ల పట్టికలో ఆరో స్థానానికి పడిపోయింది. ప్రస్తుతం 12 మ్యాచ్‌లలో 12 పాయింట్లు, +0.027 నెట్ రన్ రేట్‌తో ఉంది. ప్లేఆఫ్ ఆశలు సజీవంగా ఉంచుకోవాలంటే సన్‌రైజర్స్‌తో జరిగే మ్యాచ్‌లో గెలవడం చెన్నైకి తప్పనిసరి. ఈ నేపథ్యంలో, చెపాక్ మైదానంలో జరిగే ఈ మ్యాచ్‌లో 'తలా' ధోనీ అడుగుపెడతాడో లేదో అని అభిమానులు ఉత్కంఠగా ఎదురుచూస్తున్నారు.

# వెంకటేష్ అయ్యర్ ఫైర్, కోహ్లీ ఫిఫ్టీ... ఆర్సీబీ భారీ స్కోరు... పంజాబ్ కు పెను సవాల్!



ఆర్సీబీ స్కోరు 20 ఓవర్లలో 4 వికెట్లకు 222 రన్స్ పంజాబ్ కింగ్స్ ముందు భారీ లక్ష్యం అజేయంగా 73 పరుగులు చేసిన వెంకటేష్ అయ్యర్ విరాట్ కోహ్లీ కీలక హాఫ్ సెంచరీ ఆకట్టుకున్న హర్‌ప్రీత్ బ్రార్ బౌలింగ్ మిగిలిన పంజాబ్ బౌలర్లు తేలిపోయారు ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2026లో భాగంగా పంజాబ్ కింగ్స్‌తో మ్యాచ్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు బ్యాటర్లు పరుగుల సునామీ సృష్టించారు. టాస్ ఓడి తొలుత బ్యాటింగ్ చేసిన ఆర్సీబీ, నిర్ణీత 20 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 222 పరుగుల భారీ స్కోరు సాధించింది. వెంకటేశ్ అయ్యర్ (73 నాటౌట్), విరాట్ కోహ్లీ (58) అద్భుత హాఫ్ సెంచరీలతో చెలరేగారు. ధర్మశాల వేదికగా జరుగుతున్న ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన పంజాబ్ కెప్టెన్ బౌలింగ్ ఎంచుకున్నాడు. అయితే, ఆ జట్టు బౌలర్ల ప్రణాళికలను ఆర్సీబీ బ్యాటర్లు పూర్తిగా చిత్తుచేశారు. ఓపెనర్ జాకబ్ బెతెల్ (11) త్వరగానే ఔటైనా, ఆ తర్వాత వచ్చిన బ్యాటర్లు పంజాబ్ బౌలర్లపై ఎదురుదాడికి దిగారు. విరాట్ కోహ్లీ తన ఫామ్‌ను కొనసాగిస్తూ 37 బంతుల్లో 4 ఫోర్లు, 3 సిక్సర్లతో 58 పరుగులు చేశాడు. మరోవైపు దేవదత్ పడిక్కల్ (45), కేవలం 25 బంతుల్లోనే మెరుపు ఇన్నింగ్స్ ఆడాడు. కోహ్లీ, పడిక్కల్ ఔటయ్యాక క్రీజులోకి వచ్చిన వెంకటేష్ అయ్యర్ ఆకాశమే హద్దుగా చెలరేగాడు. కేవలం 40 బంతుల్లో 8 ఫోర్లు, 4 సిక్సర్లతో 73 పరుగులు చేసి అజేయంగా నిలిచాడు. చివర్లో టిమ్ డేవిడ్ (12 బంతుల్లో 28) కూడా తన వంతుగా మెరుపులు మెరిపించడంతో ఆర్సీబీ స్కోరు 220 మార్కును దాటింది. అర్ధ సెంచరీ పూర్తయ్యాక వెంకటేష్ అయ్యర్.. దళపతి విజయ్ (ప్రస్తుతం తమిళనాడు సీఎం) తరహాలో రెండు చేతులు క్రాస్ చేస్తూ సెలబ్రేట్ చేసుకోవడం విశేషం. పంజాబ్ బౌలర్లలో ఒక్క హర్‌ప్రీత్ బ్రార్ మాత్రమే ఆకట్టుకున్నాడు. అతను 4 ఓవర్లలో 35 పరుగులిచ్చి 2 కీలక వికెట్లు పడగొట్టాడు. మిగతా బౌలర్లందరూ భారీగా పరుగులు సమర్పించుకున్నారు. అర్షదీప్ సింగ్, యుజ్వేంద్ర చాహల్ చెరో వికెట్ తీసినప్పటికీ, పరుగులను నియంత్రించడంలో విఫలమయ్యారు. ఈ భారీ లక్ష్యాన్ని ఛేదించడానికి పంజాబ్ బ్యాటర్లు అసాధారణ ప్రదర్శన చేయాల్సి ఉంటుంది. ఈ మ్యాచ్ లో గెలుపు పంజాబ్ కు చాలా అవసరం. ప్లే ఆఫ్ సమీకరణాలు అత్యంత సంక్లిష్టంగా మారిన తరుణంలో ఇక ప్రతి మ్యాచ్ లోనూ గెలుపు తప్పనిసరి. నేటి మ్యాచ్ లో ఆర్సీబీ గనుక గెలిస్తే, ఆ జట్టు ప్లే ఆఫ్ దశలోకి దూసుకెళ్లే అవకాశం ఉంది.

# అఫ్గాన్ స్టార్ ప్లేయర్ రహ్మత్ షా చనిపోయాడా?




రహ్మత్ తల్లి మరణంతో ఇంట్లో విషాదంకరీమ్ జనత్ పెట్టిన పోస్ట్ వైరల్ఇన్‌స్టా తప్పు అనువాదం వల్ల గందరగోళంసురక్షితంగా ఉన్న రహ్మత్అఫ్గానిస్థాన్ స్టార్ క్రికెటర్ రహ్మత్ షా చనిపోయినట్లు సోషల్ మీడియాలో ఓ వార్త తెగ వైరల్ అవుతోంది. 32 ఏళ్ల రహ్మత్ షా మరణించాడంటూ 'ఎక్స్' వేదికగా ప్రచారం సాగుతోంది. అయితే ఈ వార్తల్లో ఎలాంటి నిజం లేదు. ఆయన పూర్తిగా క్షేమంగా ఉన్నట్లు తేలింది. అఫ్గాన్ ఆల్‌రౌండర్ కరీమ్ జనత్ ఇన్‌స్టాగ్రామ్‌లో పెట్టిన ఒక పోస్ట్ వల్ల ఈ గందరగోళం మొదలైంది. రహ్మత్ షా తల్లి మరణించడంతో ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని కరీమ్ జనత్ పష్తో భాషలో పోస్ట్ పెట్టారు. ఆ పోస్టుకు రహ్మత్ షా ఫొటోను జత చేశారు. ఇన్‌స్టాగ్రామ్‌లో ఉన్న ఆటోమేటిక్ ట్రాన్స్‌లేషన్ ఫీచర్ ఆ పష్తో సందేశాన్ని ఇంగ్లీషులోకి తప్పుగా అనువదించింది. రహ్మత్ షా తల్లి చనిపోయారనే విషయాన్ని మార్చేసి, రహ్మత్ షానే చనిపోయాడంటూ తప్పుడు అర్థం వచ్చేలా చూపించింది. దీంతో అభిమానులు కంగారుపడి ఆ వార్తను వైరల్ చేశారు. రహ్మత్ షా గత ఏడాది అక్టోబర్‌లో బంగ్లాదేశ్‌తో జరిగిన వన్డే సిరీస్‌లో అఫ్గానిస్థాన్ తరఫున చివరిసారిగా ఆడాడు. ఆ సిరీస్‌లో గాయం కారణంగా అతడు చివరి మ్యాచ్‌కు దూరమయ్యాడు. ప్రస్తుతానికి ఆరోగ్యంగానే ఉన్నాడు. కేవలం ఇన్‌స్టాగ్రామ్ యాప్ చేసిన తప్పు అనువాదం వల్లే ఈ ఫేక్ న్యూస్ ప్రచారంలోకి వచ్చింది.




# పంజాబ్‌తో పోరు... కెప్టెన్ పటీదార్ లేకుండానే బరిలోకి ఆర్సీబీ

పంజాబ్‌తో మ్యాచ్‌లో టాస్ ఓడిన ఆర్సీబీతొలుత బౌలింగ్ ఎంచుకున్న పంజాబ్ కింగ్స్ఆర్సీబీ రెగ్యులర్ కెప్టెన్ రజత్ పటీదార్‌కు విశ్రాంతిపటీదార్ స్థానంలో జట్టుకు జితేష్ శర్మ సారథ్యంఈ మ్యాచ్ గెలిస్తే ఆర్సీబీ ప్లేఆఫ్స్ బెర్త్ ఖాయంఐపీఎల్ లో ఈ మధ్యాహ్నం రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఆర్సీబీ), పంజాబ్ కింగ్స్ మధ్య జరుగుతున్న కీలక మ్యాచ్‌లో పంజాబ్ టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకుంది. ధర్మశాలలోని హిమాచల్ ప్రదేశ్ క్రికెట్ అసోసియేషన్ స్టేడియం ఈ పోరుకు వేదికైంది. ఈ మ్యాచ్‌కు ఆర్సీబీ రెగ్యులర్ కెప్టెన్ రజత్ పటీదార్ దూరమవగా, అతని స్థానంలో వికెట్ కీపర్ బ్యాటర్ జితేష్ శర్మ జట్టుకు నాయకత్వం వహిస్తున్నాడు. టాస్ గెలిచిన అనంతరం పంజాబ్ కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ మాట్లాడుతూ, "మేం బౌలింగ్ చేయాలని నిర్ణయించుకున్నాం. కెప్టెన్‌గా ఇది నా 100వ గేమ్ అని తెలియదు, కానీ ఈ మ్యాచ్ గెలిస్తే గొప్పగా ఉంటుంది" అని అన్నాడు. జట్టులోకి హర్‌ప్రీత్ బ్రార్, లాకీ ఫెర్గూసన్ తిరిగి వచ్చారని తెలిపాడు. మరోవైపు, టాస్ ఓడిన ఆర్సీబీ తాత్కాలిక కెప్టెన్ జితేష్ శర్మ మాట్లాడుతూ, "మేం కూడా బౌలింగ్ చేయాలనే అనుకున్నాం. ఈ టోర్నమెంట్‌లో మా జట్టు ప్రదర్శన పట్ల సంతోషంగా ఉన్నాను. ఈ ఒక్క గెలుపు మా ప్లేఆఫ్స్ స్థానాన్ని ఖరారు చేస్తుంది, కాబట్టి ఇది మాకు చాలా ముఖ్యమైన గేమ్" అని పేర్కొన్నాడు. ఆర్సీబీలో పటీదార్ స్థానంలో సుయాష్ శర్మ, జాకబ్ డఫీ స్థానంలో రొమారియో షెఫర్డ్ జట్టులోకి వచ్చినట్లు వెల్లడించాడు. ఈ సీజన్‌లో ఇప్పటివరకు 12 మ్యాచ్‌ల్లో 8 విజయాలతో ఆర్సీబీ పాయింట్ల పట్టికలో పటిష్ఠంగా ఉంది. మరోవైపు, పంజాబ్ వరుసగా ఐదు ఓటములతో ప్లేఆఫ్స్ అవకాశాలను క్లిష్టతరం చేసుకుంది. ఈ నేపథ్యంలో ప్లేఆఫ్స్ రేసులో నిలవాలంటే పంజాబ్‌కు ఈ మ్యాచ్‌లో గెలుపు తప్పనిసరి.

# అలెన్, రఘువంశీ విధ్వంసం.. గుజరాత్ జోరుకు కేకేఆర్ బ్రేక్

గుజరాత్ టైటాన్స్‌పై 29 పరుగులతో కోల్‌కతా నైట్ రైడర్స్ విజయంకేకేఆర్ బ్యాటర్లు ఫిన్ అలెన్, రఘువంశీ, కామెరాన్ గ్రీన్ మెరుపులుశుభ్‌మన్ గిల్ 85 పరుగులతో రాణించినా గుజరాత్‌కు తప్పని ఓటమిగుజరాత్ వరుస ఐదు విజయాలకు బ్రేక్ వేసి ప్లేఆఫ్ ఆశలను నిలుపుకున్న కేకేఆర్చెత్త ఫీల్డింగ్ కారణంగానే ఓడిపోయామని అంగీకరించిన గుజరాత్ కెప్టెన్ గిల్గుజరాత్ టైటాన్స్ వరుస విజయాలకు కోల్‌కతా నైట్ రైడర్స్ (కేకేఆర్) బ్రేకులు వేసింది. శనివారం ఈడెన్ గార్డెన్స్‌లో జరిగిన హోరాహోరీ మ్యాచ్‌లో 29 పరుగుల తేడాతో గుజరాత్‌పై అద్భుత విజయం సాధించింది. ఈ విజయంతో కేకేఆర్ తమ ప్లేఆఫ్స్ ఆశలను సజీవంగా ఉంచుకోగా, గుజరాత్ ఐదు మ్యాచ్‌ల అజేయ యాత్రకు తెరపడింది. తొలుత ఫిన్ అలెన్ (93), అంగ్‌క్రిష్ రఘువంశీ (82 నాటౌట్), కామెరాన్ గ్రీన్ (52 నాటౌట్) విధ్వంసకర బ్యాటింగ్‌తో కేకేఆర్ 20 ఓవర్లలో 2 వికెట్లకు 247 పరుగుల భారీ స్కోరు సాధించింది. అనంతరం గుజరాత్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్ (85) వీరోచిత పోరాటం చేసినా జట్టును గెలిపించలేకపోయాడు. భారీ లక్ష్య ఛేదనలో గుజరాత్ టైటాన్స్ గట్టిగానే పోరాడింది. కెప్టెన్ శుభ్‌మన్ గిల్ 49 బంతుల్లో 5 ఫోర్లు, 7 సిక్సర్లతో 85 పరుగులు చేసి అద్భుత ఇన్నింగ్స్ ఆడాడు. జోస్ బట్లర్ (35 బంతుల్లో 57) కూడా అర్ధ శతకంతో రాణించాడు. వీరిద్దరూ క్రీజులో ఉన్నంత సేపు గుజరాత్ విజయం దిశగా సాగింది. అయితే, కీలక సమయంలో వీరిద్దరినీ పెవిలియన్‌కు పంపి సునీల్ నరైన్ (2/29) మ్యాచ్‌ను మలుపు తిప్పాడు. చివర్లో గాయం నుంచి కోలుకొని మళ్ళీ బరిలోకి దిగిన సాయి సుదర్శన్ (28 బంతుల్లో 53 నాటౌట్) పోరాడినా అప్పటికే జరగాల్సిన నష్టం జరిగిపోయింది. నిర్ణీత 20 ఓవర్లలో గుజరాత్ 4 వికెట్లకు 218 పరుగులు మాత్రమే చేసి ఓటమిపాలైంది. అంతకుముందు, టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన కేకేఆర్‌కు ఓపెనర్ ఫిన్ అలెన్ ఆకాశమే హద్దుగా చెలరేగాడు. కేవలం 35 బంతుల్లో 4 ఫోర్లు, 10 సిక్సర్లతో 93 పరుగులు చేసి గుజరాత్ బౌలర్లకు చుక్కలు చూపించాడు. గుజరాత్ ఫీల్డర్లు అతనికి రెండుసార్లు లైఫ్ ఇవ్వడం కూడా కేకేఆర్‌కు కలిసొచ్చింది. అలెన్ నిష్క్రమణ తర్వాత, అంగ్‌క్రిష్ రఘువంశీ (44 బంతుల్లో 82 నాటౌట్) తన కెరీర్‌లోనే అత్యుత్తమ ఇన్నింగ్స్ ఆడాడు. కామెరాన్ గ్రీన్ (28 బంతుల్లో 52 నాటౌట్) కూడా మెరుపు ఇన్నింగ్స్‌తో కేకేఆర్ స్కోరును 247 పరుగులకు చేర్చాడు. ఫీల్డింగే ఓటమికి కారణం: శుభ్‌మన్ గిల్ఓటమి అనంతరం గుజరాత్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్ మాట్లాడుతూ.. ఫీల్డింగ్ వైఫల్యాలే తమ ఓటమికి ప్రధాన కారణమని అంగీకరించాడు. "ఈ పిచ్‌పై 200-210 పరుగులు కాపాడదగిన స్కోరే. కానీ మేము చాలా క్యాచ్‌లు వదిలేశాం. మూడు సులువైన క్యాచ్‌లు జారవిడిచిన తర్వాత గెలవడానికి అర్హత లేదు. ఇప్పుడు ఇలాంటి మ్యాచ్ జరగడమే మంచిది. క్వాలిఫయర్స్‌లో ఇలా జరిగివుంటే పరిస్థితి మరోలా ఉండేది" అని గిల్ వ్యాఖ్యానించాడు. కేకేఆర్ కెప్టెన్ అజింక్యా రహానే తమ బ్యాటర్ల ప్రదర్శనపై ప్రశంసలు కురిపించాడు. "అలెన్, అంగ్‌క్రిష్, గ్రీన్ అద్భుతంగా ఆడారు. వారి ఇంటెంట్ అమోఘం. నాణ్యమైన బౌలింగ్ ఎటాక్‌పై ఆధిపత్యం చెలాయించడం గొప్ప విషయం" అని అన్నాడు. తన 200వ ఐపీఎల్ మ్యాచ్‌లో 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్'గా నిలిచిన సునీల్ నరైన్, కఠోర శ్రమ వల్లే ఇది సాధ్యమైందని తెలిపాడు.



ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక



# పెద్ది... ముంబైలో ట్రైలర్ టేకోవర్ కు అంతా రెడీ!

గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ హీరోగా బుచ్చిబాబు సానా దర్శకత్వంలో వస్తున్న భారీ చిత్రం 'పెద్ది'. ఈ సినిమాకు సంబంధించిన ప్రమోషన్స్ ఫుల్ స్పీడ్ లో కొనసాగనున్నాయి. ఈ చిత్రం ట్రైలర్‌ను మే 18న ముంబైలో ఒక గ్రాండ్ ఈవెంట్ లో విడుదల చేసేందుకు సర్వం సిద్దమైంది. "అతడి పోరాటం రేపటి నుంచి మొదలు" అనే క్యాప్షన్‌తో పెద్ది టీమ్ ప్రచారాన్ని హోరెత్తిస్తోంది.

"పెద్ది ట్రైలర్ టేకోవర్" పేరుతో ముంబైలోని జియో వరల్డ్ డ్రైవ్‌లో మే 18న మధ్యాహ్నం 3 గంటల నుంచి ఈ ఈవెంట్ జరగనుంది. ఈ సందర్భంగా సినిమా ట్రైలర్‌ను అభిమానులు, మీడియా సమక్షంలో విడుదల చేయనున్నారు. ఇప్పటికే విడుదల చేసిన పోస్టర్లు, ప్రచార చిత్రాలు సినిమాపై అంచనాలను పెంచుతున్నాయి. ఈ చిత్రంలో రామ్ చరణ్‌కు జోడీగా జాన్వీ కపూర్ నటిస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్, వృద్ధి సినిమాస్, సుకుమార్ రైటింగ్స్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ సినిమా, విజయనగరం నేపథ్యంలో సాగే ఒక గ్రామీణ స్పోర్ట్స్ యాక్షన్ డ్రామాగా తెరకెక్కుతోంది. ఆస్కార్ విజేత ఏఆర్ రెహమాన్ సంగీతం అందిస్తుండటం సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలుస్తోంది. కన్నడ స్టార్ శివ రాజ్‌కుమార్, జగపతి బాబు కీలక పాత్రల్లో కనిపించనున్నారు. ట్రైలర్ విడుదలకు ముందు ప్రమోషన్స్‌ను వేగవంతం చేసిన మేకర్స్, మే 17న నటుడు జగపతి బాబు పాత్రకు సంబంధించిన ప్రత్యేక గ్లింప్స్‌ను విడుదల చేసి క్యూరియాసిటీని పెంచారు. ఇప్పటికే విడుదలైన 'చికిరి చికిరి', 'రై రై రా రా' పాటలు సోషల్ మీడియాలో సంచలనం సృష్టిస్తుండగా, ఓవర్సీస్‌లో ప్రీ-సేల్స్ కూడా భారీ స్థాయిలో జరుగుతున్నాయి. ఈ చిత్రాన్ని జూన్ 4న తెలుగు, హిందీ, తమిళం సహా పలు భాషల్లో ప్రపంచవ్యాప్తంగా విడుదల చేసేందుకు నిర్మాతలు సన్నాహాలు చేస్తున్నారు.



# నాగ చైతన్య వృషకర్మ

## : రాజస్థాన్ షెడ్యూల్ పూర్తి.. త్వరలో రిలీజ్ డేట్



అక్కినేని నాగ చైతన్య హీరోగా, 'విరూపాక్ష' ఫేమ్ కార్తీక్ దండు దర్శకత్వంలో రూపొందుతున్న చిత్రం 'వృషకర్మ'. ఈ మైథలాజికల్ థ్రిల్లర్‌కు సంబంధించి చిత్ర బృందం శనివారం ఒక ముఖ్యమైన అప్‌డేట్‌ను ప్రకటించింది. రాజస్థాన్‌లో జరిపిన కీలక షెడ్యూల్‌ను విజయవంతంగా పూర్తి చేసినట్లు వెల్లడించింది. ఈ విషయాన్ని నిర్మాణ సంస్థ శ్రీ వెంకటేశ్వర సినీ చిత్ర (ఎస్వీసీసీ) సోషల్ మీడియా ద్వారా తెలియజేసింది. "వృషకర్మ బృందం రాజస్థాన్‌లోని రాజకోటల మధ్య ఒక కీలక షెడ్యూల్‌ను పూర్తి చేసింది. పోస్ట్ ప్రొడక్షన్ పనులు, ముఖ్యంగా భారీ సీజీఐ వర్క్ వేగంగా జరుగుతున్నాయి. భారత ప్రేక్షకులకు మునుపెన్నడూ చూడని ఒక అద్భుతమైన అనుభూతిని అందించేందుకు సిద్ధమవుతున్నాం. త్వరలోనే విడుదల తేదీని ప్రకటిస్తాం" అని మేకర్స్ తెలిపారు. ఇప్పటికే ఈ చిత్రం నుంచి విడుదలైన గ్లింప్స్ వీడియో సినిమాపై అంచనాలను విపరీతంగా పెంచింది. దుష్టశక్తి ఆవహించిన వ్యక్తి వేసిన చిత్రం ప్రకారమే హత్య జరగడం వంటి అంశాలు ప్రేక్షకులకు గూస్‌బంప్స్ తెప్పించాయి. తన 15 ఏళ్ల కెరీర్‌లో ఇంత భారీ స్థాయిలో, హెవీ వీఎఫ్‌ఎక్స్‌తో కూడిన సినిమా చేయలేదని నాగ చైతన్య గతంలోనే పేర్కొన్నారు. సుకుమార్ రైటింగ్స్, ఎస్వీసీసీ బ్యానర్లపై బీవీఎస్ఎన్ ప్రసాద్, సుకుమార్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ సినిమాలో మీనాక్షి చౌదరి, జయరాం కీలక పాత్రలు పోషిస్తున్నారు. సుకుమార్ కథ అందించిన ఈ చిత్రానికి అజనీష్ లోక్‌నాథ్ సంగీతం అందిస్తున్నారు.

# నడిరోడ్డుపై పావలా శ్యామల..

## అండగా నిలిచిన నిర్మాత దిల్ రాజు





తీవ్ర అనారోగ్యం, ఆర్థిక ఇబ్బందులతో కొట్టుమిట్టాడుతూ నడిరోడ్డుపై నిస్సహాయ స్థితిలో కనిపించిన సీనియర్ నటి పావలా శ్యామలను ఆదుకునేందుకు ప్రముఖ నిర్మాత దిల్ రాజు ముందుకు వచ్చారు. ఆమె దయనీయ పరిస్థితి గురించి సోషల్ మీడియా ద్వారా తెలుసుకున్న ఆయన తక్షణమే స్పందించి ఆమె పూర్తి వైద్య బాధ్యతలను స్వీకరిస్తున్నట్లు ప్రకటించారు. ఒకప్పుడు తన నటనతో తెలుగు ప్రేక్షకులను అలరించిన పావలా శ్యామల ప్రస్తుతం వృద్ధాప్యం, అనారోగ్యంతో బాధపడుతున్నారు. గత రాత్రి చికిత్స కోసం కూకట్‌పల్లిలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తీసుకెళ్లగా డబ్బు లేదనే కారణంతో యాజమాన్యం చేర్చుకోవడానికి నిరాకరించింది. దీంతో దిక్కుతోచని స్థితిలో ఉన్న శ్యామల, ఆమె కుమార్తెను క్యాబ్ డ్రైవర్ నడిరోడ్డుపై వదిలేసి వెళ్లిపోయాడు. స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం ఇవ్వడంతో వారు ఆర్కే ఫౌండేషన్ సహాయంతో ఆమెను ఆదుకున్నారు. పావలా శ్యామల దీనస్థితికి సంబంధించిన ఫోటోలు, వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ కావడంతో విషయం దిల్ రాజు దృష్టికి వెళ్లింది. వెంటనే చలించిపోయిన ఆయన, తన బృందాన్ని అప్రమత్తం చేశారు. పావలా శ్యామల ప్రస్తుతం కూకట్‌పల్లిలోని ప్రసాద్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నారని తెలుసుకుని, స్వయంగా ఆసుపత్రి వైద్యులతో ఫోన్‌లో మాట్లాడారు. ఆమె ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. వైద్యుల వివరాల ప్రకారం పావలా శ్యామల పిత్తాశయం (గాల్‌బ్లాడర్) సమస్యతో పాటు, అధిక క్రియాటినిన్ స్థాయిలు, గుండె సంబంధిత సమస్యలతో బాధపడుతున్నారు. ఆమెకు అవసరమైన అన్ని వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నట్లు వైద్యులు తెలిపారు. "శ్యామలకు అత్యుత్తమ వైద్యం అందించండి. ఖర్చుల గురించి ఆందోళన అవసరం లేదు. పూర్తి బాధ్యత నేను తీసుకుంటాను. నా మేనేజర్లు మీతో టచ్‌లో ఉంటారు" అని దిల్ రాజు వైద్యులకు భరోసా ఇచ్చారు.

# మంచి ఫన్ సినిమా




లెజెండరీ డైరెక్టర్ సింగీతం శ్రీనివాసరావు తన కెరీర్‌లోనే అత్యంత ప్రతిష్టాత్మకమైన ప్రాజెక్ట్ 'సింగ్ గీతం'తో ప్రేక్షకుల ముందుకు వస్తున్నారు. ఈ చిత్రం సంగీతం, మ్యాజికల్ రియలిజంను మేళవించి ఓ యూనిక్ అనుభూతిని అందిస్తుంది. 'సింగ్ గీతం' జూన్ 11న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది. వైజయంతి మూవీస్, స్వప్న సినిమా బ్యానర్ల పై నాగ్ అశ్విన్ నిర్మిస్తున్న'సింగ్ గీతం' టీజర్‌కు అద్భుతమైన స్పందన వచ్చింది. శనివారం మేకర్స్ ఈ సినిమా నుంచి హలో బాసు సాంగ్ లాంచ్ చేశారు. 'హలో బాసు' సాంగ్ పూర్తి స్థాయి ఫన్‌ఫుల్ ఎనర్జీతో ఆకట్టుకుంటోంది. దేవి శ్రీ ప్రసాద్ అందించిన ట్యూన్ క్యాచీగా ఉండటమే కాకుండా, వినగానే హమ్ చేయించేలా ఉంది. సాంగ్ లాంచ్ ఈవెంట్‌లో విజనరీ డైరెక్టర్ నాగ్ అశ్విన్ మాట్లాడుతూ "ఇది చాలా మంచి ఫన్ సినిమా. చాలా కొత్త ప్రయోగం. ఇది సింగీతం లాంగ్‌టైమ్ డ్రీమ్ ప్రాజెక్ట్. గత కొన్ని నెలలుగా ఆ కలను నిజం చేయడానికి మేమంతా ఎంతో కష్టపడి పని చేస్తున్నాం. ఈ సాంగ్ చూస్తే మీకే అర్థమవుతుంది ఇందులో ఎంత ఫన్ ఉందో. 'జాతిరత్నాలు' తర్వాత నేను నిర్మిస్తున్న సినిమా ఇది. ఆ సినిమాను ఎలా నవ్వుతూ ఎంజాయ్ చేశారో, ఈ సినిమాను కూడా అలాగే ఎంజాయ్ చేస్తారని ఆశిస్తున్నాను"అని అన్నారు. ఈ కార్యక్రమంలో వంశీ పాల్గొన్నారు

# తమిళ దర్శకుడు వేధించాడు..

## నాపై కేసు పెట్టారు

## : లావణ్య త్రిపాఠి సంచలన వ్యాఖ్యలు

ప్రముఖ నటి, కొణిదెల వారి కోడలు లావణ్య త్రిపాఠి తన కెరీర్‌లో ఎదురైన ఓ చేదు అనుభవాన్ని, వ్యక్తిగత జీవిత విశేషాలను పంచుకున్నారు. పెళ్లి తర్వాత 'సతీ లీలావతి' చిత్రంతో తిరిగి ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఆమె, తాజాగా ఓ ఇంటర్వ్యూలో పలు సంచలన విషయాలు వెల్లడించారు. చిత్ర పరిశ్రమలో తాను కూడా వేధింపులు ఎదుర్కొన్నానని ఆమె తెలిపారు. కెరీర్ ఆరంభంలో ఓ తమిళ దర్శకుడు తనతో అసభ్యంగా ప్రవర్తించాడనీ దాంతో ఆ సినిమానే వదులుకున్నానని, దీనిపై చిత్రబృందం తన మీద కేసు పెట్టిందన్నారు. అంతటితో ఆగకుండా మీడియాలోనూ తప్పుడు కథనాలు రాయించారని, ఆ ఘటనతో మానసికంగా తాను కుంగిపోయానని తెలిపింది. అలాగే, బ్లాక్‌బస్టర్ విజయం సాధించిన 'గీత గోవిందం' చిత్రంలో హీరోయిన్‌గా తొలి అవకాశం తనకే వచ్చిందని, అయితే ఆ సమయంలో వేరే సినిమాలతో బిజీగా ఉండటం వల్ల ఆ ఆఫర్‌ను వదులుకోవాల్సి వచ్చిందని లావణ్య వెల్లడించారు. ఇక వరుణ్ తేజ్‌తో తన ప్రేమ, వైవాహిక జీవితం గురించి మాట్లాడుతూ, "ఒక సినిమా వేడుకలో వరుణ్ కళ్లను చూసి ప్రేమలో పడ్డాను. ఆయన చాలా సపోర్టివ్‌గా ఉంటారు. మా మధ్య గొడవ వస్తే తను వాదిస్తాడు, నేను మౌనంగా ఉండిపోతాను. వరుణ్ లాంటి భర్త దొరకడం, మెగా కుటుంబంలోకి రావడం నా అదృష్టం" అని లావణ్య త్రిపాఠి తెలిపారు.



# మంచు మనోజ్ గొప్ప నిర్ణయం.. అసలైన హీరోగా..

టాలీవుడ్ హీరో మంచు మనోజ్, ఆయన భార్య భూమా మౌనిక రెడ్డి కలిసి సమాజ సేవ కోసం ఒక మంచి నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు.

పుట్టినరోజు వేడుకలను జరుపుకోవడానికి ముందే ఒక మంచి కార్యక్రమానికి శ్రీకారం చుట్టాలని ఈ దంపతులు నిర్ణయించుకున్నారు. ఇందులో భాగంగానే 'ఐక్య ధైర్య సేన సమితి' AIKYA ˇ తో ఒక సేవా సంస్థను ఏర్పాటు చేస్తున్నట్లు మనోజ్ సోషల్ మీడియా ద్వారా అధికారికంగా ప్రకటించారు. మౌనిక ఆలోచనల నుంచి పుట్టిన ఈ సంస్థను తమ హృదయానికి చాలా దగ్గరైన విషయంగా వారు పేర్కొన్నారు. ఈ సంస్థ పూర్తిగా మానవత్వం, సేవా భావంతో పనిచేస్తుందని మనోజ్ స్పష్టం చేశారు. సమాజంలో కష్టాల్లో ఉన్న వారికి తోడుగా నిలవడం, అవసరమైన వారికి సహాయం అందించడమే ఈ సమితి ముఖ్య ఉద్దేశం. బ్లడ్ డొనేషన్ క్యాంపులు నిర్వహించడం, ఎమర్జెన్సీ సమయాల్లో హెల్ప్ చేయడం, నిరుపేదలకు సపోర్ట్ ఇవ్వడం లాంటి పనులను ఈ సంస్థ ద్వారా చేయబోతున్నారు. క్కడ సహాయం కావాలన్నా తమ సంస్థ ముందుంటుందని మనోజ్ భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా మనోజ్ ఒక ఇంట్రెస్టింగ్ పాయింట్ చెప్పారు. జీవితంలో ఎన్నో ఎత్తుపల్లాలు చూసిన తర్వాత మనుషుల మధ్య ఉండే బంధం, మానవత్వం మాత్రమే నిజమైనవని తమకు అర్థమైందని అన్నారు. తమ ఇళ్ల తలుపులు ఎప్పుడూ సహాయం కోరే వారి కోసం తెరిచే ఉంటాయని, ఇప్పుడు ఆ నమ్మకానికి ఒక పేరు పెట్టి మరింత మందిని ఈ ప్రయాణంలో భాగస్వామ్యం చేయాలని అనుకుంటున్నట్లు వివరించారు. ఈ సంస్థ ద్వారా ఒకరికొకరు తోడుగా ఉంటూ సమాజంలో మార్పు తీసుకురావచ్చని వారు నమ్ముతున్నారు. ముఖ్యంగా ఈ సంస్థకు ఎలాంటి రాజకీయ సంబంధాలు లేవని మనోజ్ చాలా క్లియర్ గా అనౌన్స్ చేశారు. ఇది నిజాయితీగా సేవా దృక్పథంతో నడిచే ఆర్గనైజేషన్ అని, కేవలం తమది మాత్రమే కాకుండా మానవత్వాన్ని నమ్మే ప్రతి ఒక్కరిదీ అని చెప్పారు. సమాజం కోసం మంచి చేయాలనే తపన ఉన్న ఎవరైనా ఈ సంస్థతో కలిసి నడవచ్చని పిలుపునిచ్చారు. హృదయాలు కలిసినప్పుడు జీవితాలు మారడమే కాకుండా కొత్త ఆశలు చిగురిస్తాయని మనోజ్ ఎమోషనల్ గా రాసుకొచ్చారు.



Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District -500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State. Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613